అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యౌషధము

# ఆంధ్రపత్రిక

టెక్నికల్ విద్యాసంస్థ
"ఇంజనీరింగు విద్యకు సర్వప్రశస్తము"
ఎస్. ఎస్. ఎల్. సి./ఇంటర్ ఉత్తీర్ణులైన తప్పక విద్యార్థులకు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు గ్రూపులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు జూన్ 24 నుండి శీఘ్రముగా ప్రారంభింపబడును. ఒకరూపాయి పంపి ప్రాస్పెక్టస్ ఉచితముగా పొందండి.
దిమార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
గాంధీనగరం P. O. Box 845 విజయవాడ-3.

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 51 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 23-5-1957 Reg. No. M. 1118 6 పేజీలు 7 నయాపైసలు

# ఆంధ్రకేసరికి యావద్భారత బాష్పాంజలి సమర్పణ

గాంధీ భవనంలో ప్రకాశంగారి దేహంపై పూలదండలు సమర్పిస్తున్న శ్రీ సంజీవరెడ్డి, శ్రీ వెంకటరావు, శ్రీ వి. బి. రాజు, శ్రీ సత్యనారాయణరాజు ప్రభృతులు.

## నలభై ఏళ్లుగా ప్రజలపై ప్రాభవం
## నెరపిన ప్రకాశం యుగం సమాప్తం

### 'త్యాగానికి గౌరవం ఉన్నన్నాళ్లూ వారికి అమరత్వం'

ఆంధ్ర పత్రిక ప్రతినిధి, హైదరాబాదు, మే 22:

నిన్నటితో ఆంధ్రకేసరి యుగంపై యవనిక పడింది. సాయంత్రం 6 గంటలకు అంబరుపేట స్మశాన వాటికలో పంతులుగారు పంచభూతాల్లో కలిసిపోయారు. సాయుధ పోలీసులు మూడుసార్లు తుపాకులు పేల్చి విషాదవాద్య ఘోష చేశారు. రాజాజీతరఫున బియ్యాన్నీ చందనపు తునియలను పంతులుగారి చితిపై శ్రీ సంజీవరెడ్డి వేశారు. పంతులుగారి రెండవకుమారుడు, హనుమంతరావు అంత్యక్రియలు జరిపారు.

స్మశానవాటిక చాలా చిన్నది. పంతులుగారి పిడికిలి ఇత్తడానికి వచ్చిన యూరో అరవై వేల ప్రజానీకంలో సహస్రాంశమైనా లోపలకు వెళ్లలేకపోయారు. పలువురు గోడలపైనా కిటికీలపైనా ఎక్కారు.

ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్, గవర్నరు శ్రీ త్రివేది పంపిన సంతాప సందేశాన్ని చదివారు. శ్రీయుతులు సంజీవరెడ్డి, కళా వెంకటరావు, అల్లూరి సత్యనారాయణరాజు కలిసి పంతులుగారి దేహాన్ని చితిపైన చేర్చారు. ప్రతివారూ ఒక చందనపు ముక్కను చితిపై వేశారు. శ్రీ మైలవరపు లక్ష్మీనారాయణ మంత్రాలు చదివారు.

### ఇక లేదు

అప్పుడు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: ఆంధ్రకేసరి ఇక లేదు! వెళ్లిపోయారు. వారిని ఇక చూడము. వారి జీవితగాథలు వేలు వేలున్నాయి. పంచవత్సరాలతరబడి వాటిని మననం చెప్పుకుంటూ ఉంటాము. పంతులుగారిని ఎరగనివారెవ్వరూ! తూర్పు బలైపోయి ఆంధ్రచరిత్ర వారి జీవిత చరిత్ర, ఈ బలైపోయిన ఏళ్లలో ఆంధ్రదేశపు వారి త్రికోణ సంఘటనలలో ఏదీ వారి ప్రమేయం లేనిదిలేదు. వారినుంచి ఎన్నో నేర్చుకున్నాను. వారు స్వార్థ రాహిత్యం పొందిన మహనీయులు. సాహసి, దీక్షతో దేశహితానుగుణంగా కృషి చేశారు. వారి అంతిమ సమయం పవిత్రమైనదే. అంతకంటే నేర్చుకోదగినది ఏమి ఉంటుంది? వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించుదాము.

### వారు ధన్యులు

ఆంధ్ర పితామహుడు శ్రీ కూడపాటి హనుమంతరావు ఇలా ఉపన్యసించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆంధ్రరాష్ట్రం కోసం కృషి చేసిన నాయకుడు అస్తమించారు. హైదరాబాదులో మూడు కలిగే ఇబ్బందులను వారి స్వరాజ్య పత్రికకు పంపుకుంటూ ఉండేవారము. అవన్నీ ప్రకటించే వారు అందుకల్ల హైదరాబాదు సంస్థానంలో అపత్రికను నిషేధించారు. ప్రకాశంగారు స్వరాజ్యాన్నీ విశాలాంధ్రను చూసిన భాగ్యశాలి. ఇక్కడకు వచ్చినపుడల్లా ఆయనను గురించి వారు చెప్పుకుంటూ ఉండేవారము. వారు ధన్యులు.

### నాయకత్వంకింద పనిచేసే భాగ్యం

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు: ప్రకాశంపంతులుగారు పరమాత్మునిలో లీనమైపోయారు. నలభై ఏళ్లు ఆయన నాయకత్వంకింద పని చేసే భాగ్యం నాకు కలిగింది. కాలిఫట్టాన్ని ధిక్కరించడానికి ఆ నాడు మద్రాసులో పంతులుగారూ, విజయవాడలో నేనూ ప్రారంభించాము. ప్రమాణాలు తీసుకున్నాము. అప్పటినుంచీ ఆయనతో నాకు సాన్నిహిత్యం. ఆంధ్రకాంగ్రెసుకు ఆయన అధ్యక్షులుగానూ నేను కార్యదర్శిగానూ చాలా కాలం పని చేశాము. గాంధీజీ ఆదేశం ప్రకారం ఇంతగా త్యాగంచేసినవారు అరుదు. వ్యక్తిగతంగా కష్టపడినవారు పంతులుగారు. ప్రజల కష్టాలంటే పొసుగుతూ అసమాన్యవ్యక్తి, మహాపురుషుల చరిత్రలో ఆయన జీవితచరిత్ర చేరుతుంది.

శ్రీ కొండా వెంకట రంగారెడ్డి: పంతులుగారితో కలిసి పనిచేసే భాగ్యం నాకు కలగలేదు. వారి ప్రపంచాలను, జీవిత చరిత్రను విని, వారి గొప్పతనాన్ని తెలుసుకున్నాము. పంతులుగారి జీవితత్యాగం, దీక్షభక్తి, సాహసం కలవాడు చాలా తక్కువ. వారికి వయస్సుతోనూ ఆరోగ్యంతోనూ నిమిత్తంలేదు. పాటుపడ్డారు. పెద్దవారు కదా అని ఒకప్పుడు పంతులుగారికి చెప్పి ఎక్కడానికి అసలా ఇద్దామని వెళ్లిన ఒకరిని వారు తోసివేశారు. వారి ఆశయాలసిద్ధికి మనము కృషి చేయగలగాలి.

### రెండు సంఘటనలు

శ్రీ కళా వెంకటరావు: గత పలభై ఏళ్ళలో పంతులుగారికి సంబంధించిన రెండు ఘట్టాలు నేను ఏనాటికీ మరిచిపోలేను. ఒకటి పండూమిడి పందల ఇరవై ఒకటిపాటిది. పంతులుగారు న్యాయవాదిగా కొలుపు ఏకులేరూపాయలు సంపాదించేవారు. జీవితం అందుకు తగ్గట్టు గడిచేది. అంత ఆర్జనను అనాయాసం వదిలేసుకుని పత్యక్షరాహిత్యాన్ని అయ్యారు. అప్పట్లో యువకులు కళాశాలలు వదిలేశారు అంటే, పంతులుగారే ఆదర్శం. మూడందరికీ ఆసంఘటనే ప్రబోధాత్మకమైనది. తర్వాత పండూమిడి పందల ఇరవై ఆరులో పంతులుగారు కాంగ్రెస్ సభకు ఎన్నికైనారు. ఆయన అప్పటి స్థితి ఏమంటే—పరిపాటి పడదు బట్టలుగూడా లేవు. ఉన్నవాటికి కాళ్ళే లేవు. పడకకు పక్క లేదు. ఎవరైనా రమ్మనా వచ్చేవాడు కాడు. ఊరి బయట ఏకాలక గట్టుకో కడిపట్టుకో కాలక్షేపం చేసేవాడు, పంచలో కూలిపని బట్టలూ అట్టి తెచ్చుకొని పంతులుగారి జీవిత సంగ్రహం, త్యాగం, త్యాగం, త్యాగం. ఈ రెండు ఘట్టాలూ ఆయన త్యాగానికి నిదర్శనాలు. అందువలన నే ఆయనను మరిచిపోలేము. ప్రపంచంలో త్యాగానికి గౌరవం ఉన్నన్నాళ్లూ ప్రకాశం గారు అనుకరణీయులుగానే ఉంటారు.

శ్రీ మూగల వరదారెడ్డి: పంతులుగారు వయస్సు మీరిన యువకులు. యువకులకు ఆదర్శయువకులు.

### విజయం, వీరస్వర్గం—జీవితం లక్ష్యం

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు: ప్రకాశంగారికి ఇరవై ఏళ్లుగా శిష్యరికం చేసే భాగ్యం నాకు లభించింది. నాలుగున్నరవేళ్లు వారితో కైలులో గడిపాను. అదొక మహా తీర్థ అవకాశం. కాంగ్రెసు కార్యక్రమాలపట్ల వారి ఆదరం చాలా గొప్పది. మెత్తని హృదయం. మనం ఒక మహావీరుని కోల్పోయాం. పేద ప్రజలంటే వారికి అభిమానం. వారి జీవిత లక్ష్యాలు, విజయమో, వీరస్వర్గమో. ఒక వ్యక్తిపోయిన తర్వాతనే, మనుషులుగా, ఆ వ్యక్తి గొప్పతనం బయటపడుతుంది. ప్రకాశంగారి గొప్పతనం ఆయన జీవితకాలంలోనే తెలిసింది. ప్రకాశంగారిని తిట్టుకోనివారు లేరు. ఆయన ఆదర్శపురుషుడు.

శ్రీ మొహదీనవాజ్: మనం ఒక మహాదేశభక్తుని నిర్యాణం చూస్తున్నాము. ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిని స్మరిస్తున్నాము. ఆంధ్రదేశీయులకే గాక యావత్తుదేశానికి ఆయన ఆదర్శ దేశభక్తుడు.

### త్యాగంచేసిన వ్యక్తికి లేమి లేదు

శ్రీ వల్లూరి బసవరాజు: పంతులుగారు సంపూర్ణ జీవితం అనుభవించారు. ఒక వ్యక్తి తన జీవితంలో చేయవలసిన మహాకార్యాలను అన్నింటినీ చేసుకున్నారు. త్యాగంచేసిన వ్యక్తికి లేమి లేదు-ఎవ్వరికీ తల వంచవల్సిన్నరలేదు. ఆయన జీవితం అలాంటిది. వారిలోగల కార్యదీక్ష ఎక్కువ మందిలో కన్పడదు

## "ఎన్నితరాలు గడచిన ప్రకాశం పంతి మహావ్యక్తిని చూడబోము"

### అంతిమ దర్శనమైనా లభించనందుకు

### తెన్నేటి విశ్వనాథం సంతాపం

కలకత్తా, మే 21: "శ్రీ ప్రకాశంగారినిగురించి ఎంత అయినా చెప్పవచ్చు. కాని ఎన్నితరాలు గడచినా అంతటి మహనీయవ్యక్తిని చూడబోము" అని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు అన్నారు.

రాజకీయ రంగంలో చాలా సంవత్సరాలు శ్రీ ప్రకాశం పంతులుగారి అడుగుజాడలలో నడచి ఆయన అంతరంగికులలో ముఖ్యులుగా ఉన్న శ్రీ విశ్వనాథం పంతులుగారి అస్తమయం గురించి తెలుసుకొనగానే ఇలా చెప్పారు:

"శ్రీ ప్రకాశంగారు హైదరాబాదులో మృతిచెందిన సమయంలో దూర ప్రాంతంలో రైలుబండిలో ప్రయాణంచేస్తూ ఆయనకు ఇంకా దూరం అవుతూఉన్న నేను ఎంతో దురదృష్టవంతుడ్ని వ్యవధి ఉండిగా హైదరాబాదు చేరుకుని ఆయన అంతిమ దర్శనం చేసుకొనే భాగ్యం కూడా నాకు లేకపోవడం మరీ భరింపశక్యంకాకుండా ఉన్నది

"ఆయన మృతికి లక్షలకొలది ఆంధ్రులు ఎంతగా విలపిస్తూ ఉన్నారో నాకు తెలుసు. వారి విచారాన్ని పూట లలో వెలిబుచ్చడం సాధ్యంకాదు. ఆయన గురించి ఎంతఅయినా చెప్పవచ్చు. కాని ఎన్నితరాలు గడచినా అంతటి మహనీయ వ్యక్తిని చూడబోము"

### పంతులుగారి ప్రతిజ్ఞ, కార్యదక్షత

హైదరాబాద్, మే 21. ప్రకాశం పంతులుగారి మృతికి సంతాప సూచకంగా ఇవాళ ఆంధ్ర న్యాయస్థాన కార్యక్రమాన్ని వాయిదా వేశారు. ప్రకాశంగారి సంగతులను శ్రీ మైదవోలు శేషాచలపతి, న్యాయమూర్తి శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజు వివరించారు

ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఎమ్ శేషాచలపతి ఇట్లా చెప్పారు "ప్రకాశం పంతులుగారి జీవితమంతా కంటకావృతమైనది. ఎన్నో ఘర్షణలు మొక్కలు తిన్న మహావ్యక్తి; కనుకనే ఏ రంగంలో పనిచేసినా అందని శిఖరాలను ఆయన అందుకోగలిగారు. న్యాయవాదిగా గెండు చేతులా సంపాదించి పరాయ నిగ్రహోద్యమం కంఠాగ్రం వినిపించేటప్పుడు - న్యాయవాద వృత్తిని వదలి స్వరాజ్య ఉద్యమంలోకి దూకారు. న్యాయశాస్త్రానికి సంబంధించిన అంశాలన్నింటికీ శ్రీ లంగుటూరి ప్రకాశం పంతులుగారి మృతికి సంతాపం ప్రకటించారు. భారత స్వాతంత్ర్య సమరంలో అపూర్వమైన త్యాగాలుచేయడం ద్వారా దేశంలోని అనేకమందిని ఆయన ఉద్దీప్తులను చేశారని తీర్మానంలో వివరించి ఆయన కుటుంబానికి తమ సానుభూతిని తెలియచేశారు.

### నరోత్తమరెడ్డి విచారం

హైదరాబాదు, మే 21: శ్రీ ప్రకాశంపంతులుగారి మరణం దేశానికి గొప్ప నష్టమని హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి అన్నారు.

## త్యాగమార్గం వదలని స్వాతంత్ర్య సమర సైనికుడు

### ఆంధ్రకేసరికి రాష్ట్రపతి జోహారు

హైదరాబాదు, మే 22: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, గవర్నరు శ్రీ త్రివేదికి ఈ క్రింది సందేశం పంపారు: ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం మృతితో త్యాగమార్గం అలంకరించిన స్వాతంత్ర్య సమర మహానాయకులలో మరొకరు ఈ ప్రపంచంనుంచి నిష్క్రమించినట్లయింది. ఆదేశపు సాహసంతో తిరుగని శక్తితో ఆయన స్వాతంత్ర్య సమర సైనికుడుగా తర్వాతి మంత్రిగా పని చేశారు; ఎవరికీ ఏట్లు దాసోహం కాకూ దేశాభ్యుదయంకోసం పనిచేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకూ, శ్రీ ప్రకాశం కుటుంబానికీ నా సంతాపం అందజేయగోరుతున్నాను

### చిరకాలం దేశసేవ

శ్రీ బహదూర్ లాల్ శాస్త్రీ ఈ క్రింద సంతాప సందేశాన్ని శ్రీ నీలం సంజీవరెడ్డికి పంపించారు: శ్రీప్రకాశం మృతి నాకు చాలా విచారం కలిగించింది. ఆయన మృతితో-చిరకాలంగా జాతీయ జీవితరంగంపై ప్రముఖపాత్ర వహించిన ఒక వ్యక్తి వెళ్ళిపోయారు. వారి కుటుంబానికి నా సానుభూతిని అందజేయండి.

### కాంగ్రెసు అధ్యక్షుని సందేశం

హైదరాబాదు, మే 22 శ్రీ ప్రకాశం పంతులు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ అన్నారు పంతులుగారి కుమారుడు శ్రీ హనుమంతరావుకు కాంగ్రెసు అధ్యక్షుడు పంపించిన సందేశంలో ఇట్లా ఉన్నది: శ్రీ ప్రకాశం పరమపదించారని విని చాలా విచారపడ్డాను. ఆయన జీవితమంతా త్యాగాలూ, దేశమయం పంతులుగారంటే ఆంధ్రులకు గల అభిమానం అద్వితీయమైనది. భారతమాత ప్రియపుత్రులలో గొప్పవారిలో ఒకరుగా ఆయనను ఆంధ్రులూ, భారతీయులూ చిరకాలం స్మరిస్తుంటారు. ఆంధ్రులకూ, పంతులుగారి కుటుంబానికీ నా సానుభూతి తెలియచేస్తున్నాను"

### ప్రకాశం యుగం సమాప్తం

హైదరాబాదు, మే 21: నల్ల అంచులతో ముద్రించిన ఈ క్రింది ప్రకటనను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక అసాధారణ గెజెట్‌లో ప్రకటించింది: శ్రీ ప్రకాశం నిర్యాణంతో పోరాటపు యుగం ముగిసింది. వారు భారత స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొన్న అగ్రనాయకులలోని వారు. ఆంధ్ర ప్రజలకు శక్తి ఉత్సాహానికి వారు మూర్తి. ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణం వారి ఆశయాల్లో ఒకటి. వారి ఆశయ పైన పాపం, ఆత్మశక్తి, వారికి 'ఆంధ్రకేసరి' నామధేయాన్ని సంపాదించిపెట్టాయి. స్వాతంత్ర్య సమర పోరాటం ఆంధ్ర రాష్ట్రంలో సంవత్సరాలు ఎలాటి త్యాగంచేయడానికైనా వెనకాడలేదు. ఆయన మృతిపాటికి వారు 80 ఏళ్ళు ప్రజాహిత జీవితం గడిపిన ఈ పాటికి రాష్ట్రానికీ దేశానికీ అభ్యుదయ ఆకాంక్షనిచ్చి సుధాధ్యమే ఆశకలుగుతున్నది. వారి నిర్యాణంపట్ల సంతాప సూచకంగా ఆయన ఆత్మశాంతి కోసం ప్రార్థనగా ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయాలను నేడు మూసివేస్తున్నాము.

## మృత్యువుతోనే పోరాడిన మహావీరుడు ప్రకాశం

పాచ్‌మరి (మధ్యప్రదేశ్) మే 21: "చనిపోవాలని అనుకునేవరకు మృత్యువునే శ్రీప్రకాశం ధిక్కరించారు. అనన్యమైన త్యాగాలుచేసి కఠినసత్యులకు గురిఅయిన దేశభక్తుడు శ్రీ ప్రకాశం" అని మధ్యప్రదేశ్ గవర్నరు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య అన్నారు.

ప్రకాశంగారికి డాక్టరు పట్టాభి సీతారామయ్య ఇట్లా జోహారులర్పించారు: "82 సంవత్సరాల వయస్సు దాకా ఆయన జీవించారు. బ్రిటిష్ ప్రభుత్వాన్నీ, న్యాయపట్టాన్నీ, పోలీసులనూ, న్యాయమూర్తులనూ ఆయన ధిక్కరించారు గొప్ప గొప్ప త్యాగాలనుచేసి కఠినసత్యు లనుభవించారు. ఆయనకు ఆయనే ఒక న్యాయపట్టం. పనిపోవాలని అనుకునేవరకూ మృత్యువునే ఆయన ధిక్కరించారు."

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టరు కైలాస్ నాథ్‌కట్టూ ఇట్లా అన్నారు: "జీవితమంతటినీ దేశసేవకు అంకితం చేసిన శ్రీ ప్రకాశం త్యాగంచేశారు. ఒక మహావీరుణ్ణి దేశం కోల్పోయింది భావితరాలవారికి ఆయన జీవితం ఒక ఆదర్శం."

### నిజమైన "సింహం"

కెంగుటూరు, మే 21: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ఇట్లా అన్నారు: "ప్రకాశం నిజంగా ఆంధ్రుల సింహం. కోళంలోని సింహాలలో ఆయనకొకరు. పరమపదించే వరకూ ఆయన పోరాటం సాగించారు. ఉచ్చిష్టమైన ఆదర్శాలూ, నమ్మకాలతో జంకుగొంకులు లేకుండా వ్యవహరించిన వ్యక్తి. ఒక ఆదర్శం కోసం పోరాడే వారందరికీ ఆయన ఆదర్శం. దేశాభ్యున్నతికి పోరాటం సాగించిన మహామహుడుగా ఆయన పేరు చిరకాలం నిలిచిఉంటుంది"

ఆంధ్రకేసరి పరమపదించిన సంగతి తెలియగానే ఆంధ్రప్రదేశ్ స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చాలా విచారం ప్రకటించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏదో పనిమీద ఇక్కడికి వచ్చారు

### గొప్ప దేశభక్తుణ్ణి దేశం కోల్పోయింది

న్యూఢిల్లీ, మే 21 "వృద్ధాప్యంలో శ్రీ ప్రకాశం పరమపదించారు. తన సర్వస్వాన్నీ దేశానికి సమర్పించిన

(4 వ పుట చూడుడు)

## జీవితకాలంలోనే లక్ష్యసిద్ధి

### మంత్రి జె. వి. నరసింగరావు జోహార్లు

తిరుపతి, మే 21 "ఆంధ్రలో రాజకీయాలపట్ల ప్రతి మంచి శ్రీ ప్రకాశం పంతులుగారికి వాటితో అత్యంత సన్నిహితమైన సంబంధం ఉన్నది. అంతేకాదు. ఆంధ్రుల రాజకీయ లక్ష్యాలు నెరవేరడం కూడా ఆయన తన జీవితంలో చూడాలని ఇది ఒక మహాభాగ్యమే కాదు, చాల అపూర్వమైన విషయం." అని ప్రస్తుతం ఇక్కడ ఉన్న రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్శక్తి మరియు పారుదల శాఖల మంత్రి శ్రీ జె. వి నరసింగరావు తుళోలో అన్నారు.

శ్రీ ప్రకాశం పంతులుగారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ శ్రీ నరసింగరావు ఇంకా ఇలా చెప్పారు. పంతులుగారు మృతిచెందినవార్త హృదయవిదారకంగా ఉన్నది. ఇది దేశం అంతటికీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందరికీ అత్యంత సంతాపకరమైన విషయం.

తరతరాలుగా ఒక మహావ్యక్తిగా మహా ధైర్యశాలిగా పేరుపొందిన శ్రీ ప్రకాశంగారిని 'ఆంధ్ర కేసరి' అని పిలవకోవడం నిజంగా తగియున్నది. ఆయన విశేషమైన విచక్షణ కలిగిన వ్యక్తి. జాయకునికి ఉండవలసిన లక్షణాలు అంతేగా ఆయనలో మూర్తీభవించి ఉండడం అపూర్వం. ప్రజలు అందరికీ ఉత్తేజం కలుగచేసిన మహావ్యక్తి ఆయన వృద్ధులు అయినప్పటికీ ఆయన రాష్ట్రానికి మార్గదర్శి కర్తవ్యం వహిస్తూనే వచ్చారు.

ఆయనస్మృతి ధృవతారగ రాబోయే తరాలవారికి మనం చేసే నివాళికి వెలుగుబాట చూపాలని కోరుతున్నాను"

## 'దేశానికి తీరని నష్టం'

### మంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు సంతాపం

నరసాపురం, మే 21 "శ్రీ ప్రకాశంగారి మృతి దేశానికి తీరనివచ్చం"అని రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడు నేడు ఇక్కడ చెప్పారు

న్యాయశాఖామంత్రి ఇంకా ఇలా చెప్పారు

"శ్రీప్రకాశంగారిమృతిదేశానికిమ ఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు తీరనివచ్చం ఆయన రాజకీయరంగంలో పాటిలేని మేటి వీరుడు. "దేశంకోసం తన సర్వస్వము ధారపోసిన త్యాగపురుషుడు. ఆంధ్రుల ఇతిహాసంలో శ్రీ ప్రకాశంవంటి ప్రజాన్యాయకుడు ఇప్పటివరకు ఎన్నడూ ఎరుపరించి ఉండలేదు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక."

(స్వ. వి)

### ప్రకాశం స్మారకసభ

ముదాసు, మే 22. నెల్లూరి ఆంధ్ర మహాసభ యూనియన్ వ్యాపారి ఎ పి. హాలులో రేపు సాయంత్రం 6 గంటలకు శ్రీ ఎస్ వి రామమూర్తి అధ్యక్షతన ప్రకాశం స్మారకసభ జరుగుతుంది. సంబంధించిన అంశాలన్నింటినీ

## "పంతులుగారి పరిచయ, కార్యదక్షత"

### పార్లమెంటులోని ఆంధ్ర సభ్యుల విచారం

న్యూఢిల్లీ, మే 21: పార్లమెంటులోని ఆంధ్ర ప్రాంతి సభ్యులందరూ ఇవాళ్ల ఇక్కడి సభ జరిపి ఆంధ్ర కేసరి శ్రీ లంగుటూరి ప్రకాశం పరమపదించారని విని చాలా విచారపడ్డారు. ఆయన జీవితమంతా త్యాగాలూ, దేశమయం పంతులుగారంటే ఆంధ్రులకు గల అభిమానం అద్వితీయమైనది. భారతమాత ప్రియపుత్రులలో గొప్పవారిలో ఒకరుగా ఆయనను ఆంధ్రులూ, భారతీయులూ చిరకాలం స్మరిస్తుంటారు. ఆంధ్రులకూ, పంతులుగారి కుటుంబానికీ నా సానుభూతి తెలియచేస్తున్నాను"

మీకు కొనలసిన పెన్సిలిన్ మాత్రల కొరకు వ్రాయండి. అవి 30 లక్షలOily Prizer's cembiatic మ 4 లక్షల బ్రోశనుము కలిగి యున్నవి.

C J Sheth & Co, 48, Mangladas Road, Bombay No 2

## అమ్మకము

6000 శ. గ. వైశాల్యముగలిగి, పారిశ్రామిక ప్రదేశములో నున్న ఒక కారీ షెడ్ కిల్డింగు అమ్మకమునకు సిద్ధముగా నున్నది. వివరములకు : బాక్సు నెం 1085 ఆంధ్రపత్రిక, మద్రాసు వారికి వ్రాయండి.

## ఆంధ్రా పైంటిఫిక్ కంపెనీ లిమిటెడ్

వోటీసు

17-6-57 బోమవారంపూటి 4 గంటలకు మచిలీపట్టణము, కంట్రోల్ మెంటుబోర్డులో గల వారి రిజిస్టర్డు ఆఫీసులో పైకంపెనీయొక్క సాంవత్సరిక సాధారణ సమావేశము జరుగునని ఇందుమూలముగా పేర్ హోల్డర్లందరకు నోటీసు వారీ చేయడమైనది.

విషయానుక్రమణిక

1. 30-6-56 నాటి కాటికి గల ఆదాయవ్యయ పట్టిక, ఆ సంవత్సర ఆఖరుకు గల లాభనష్టముల లెక్కలు, డైరక్టర్ల రిపోర్టులను ఆందుకొని, పరిశీలించి ఆదరణలో పెట్టుట.

2. కరువుక్రమంలో డైరెక్టరు పదవి నుండి రిటైరవుతున్న శ్రీఎస్.ఆర్.ఇ. కాశుకృష్ణప్రసాద్ బహదూర్ బి.ఎ. (Hons) బిఎల్., గారిస్థానాన్ని భర్తీ చేయుట కై డైరెక్టరును ఎన్నుకొనుట. ఆయన తిరిగి ఎన్నుకొనబడుటకు అర్హులు.

3. ఒకరినిగాని అంతకంటె యెక్కువ మందిని ఆడిటర్లనుగాని ఈ సమావేశము ఆయవధి మొదలు, వచ్చేసంవత్సరిక సాధారణ సమావేశమరుగు వరకు నియమించి ఆతనికి లేక వారి పారితోషికమును నిర్ణయించుట. రిటైరు అవుచున్న మెసర్సు బ్రహ్మయ్య & కంపెనీ, ఎస్. ఆర్. రావు & కంపెనీ మద్రాసు వారు తిరిగి ఎన్నికకు అర్హులు.

కమా:—సమావేశమునకు హాజరై వోటింగులోపాల్గొనుటకుగల ఏసభ్యుడైనా తనతరఫున సమావేశములో పాల్గొనాని, వోటు చేయుటకు తనకొక వ్యక్తిని నియోగించుటకు చేసుకొనవచ్చును. కుదరు వ్యక్తి సభ్యుడైయుండి నవసరము లేదు. (ప్రాక్సీ ఫారము కార్యాలయ సమీపములో జరిపర్చబడినది) సభ్యులు తిరిగివచ్చు 6-6-57 నుండి 18-6-57 వరకు మూయబడియుండును.

(బోర్డు ఉత్తరువుతో)

జి.ఎల్.పతి, బి.ఎ.బి.యల్.,
జనరల్ మేనేజరు.
మచిలీపట్టణం, 15-5-57.

## వేలం అమ్మకము

2-6-57 తేదీన కెంగల్పట్టు తాలూకా, కాలంబూరు గ్రామములోని విలువైన భూములు వేలములో అమ్మబడును.

హైకోర్టు, మద్రాసు.
ఒ. సి. నెం 81/1956

శ్రీ రాజా కూరికూరప్రసాద్ బహదూర్ ...అర్జీదారు.

కోర్టు ఉత్తరువుపై 2-6-1957 తేదీన ఉ॥ 8 గంటలకు చెంగల్పట్టు తాలూకా కాలంబూరు గ్రామములో (నవలూరు గ్రామాంతర్గత, మద్రాసు - మహాబలిపురం, న్యూట్రంకురోడ్డు మీదుగా 18 మైళ్ల దూరము.) నున్న 60 ఎకరముల బర్లపుభూమి, 120 ఎకరముల మెరక భూమి, పై విషయములో నియమింపబడిన కమిషనరుగారు బహిరంగ వేలములో అమ్మబడును. ఇతర వివరములు నెం 5, లింగిచెట్టివీధి, మద్రాసు-1 లో నున్న కమిషనరుగారి కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును.

వై. నరోజినీదేవి,
ఎడ్వొకేటు & కమిషనర్.
5, లింగిచెట్టివీధి, మద్రాసు-1.

## శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

### మెట్రిక్, ఇంటర్, అనర్సు పరీక్షా ఫలితాలు

తిరుపతి, మే 20 : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గత మార్చి-ఏప్రిల్‌లో ప్రథమంగా నిర్వహించిన మెట్రిక్, ఇంటర్, బి. ఏ (ఆనర్సు), బి. ఎస్‌సి (ఆనర్సు) పరీక్షలఫలితాలు దిగువ ప్రచురిస్తున్నాము.

### మెట్రిక్యులేషన్

ప్రథమ శ్రేణి ఎవరూ లేరు.
ద్వితీయ శ్రేణి . 4 12.
తృతీయ శ్రేణి: 18.

### ఇంటర్మీడియట్

ప్రథమ శ్రేణి 6 18 21 26 27 32 42 43 57 టు 60 65 66 68 70 71 79 80 86 87 90 92 97 98 113 114 126 127 128 130 132 133 142 148 152 159 161 169 170 టు 173 177 178 179 187 197 199 215 274 298 322 328 356 386 389 510 559 614 628 627 632 640 646 651 660 661 674 686 692 695 696 698 700 704 705 706 708 716 748 744 755 756 774 778 888 919 988 1012 47 86 88 99 1110 24 28 29 30 35 36 50 52 56 57 59 టు 62 68 95 99 1202 08 30 37 38 41 42 57 68 69 81 88 90 96 98 1304 46 1471 98 99 1543 47 80 93 1624 86 41 68 78 82 87 1701 03 14 48 58 76 99 1919 23 27 28 32 40 43 44 55 62 67 73 74 77 82 86 91 95 2001 03 10 16 22 24 25 35 46 47 62 68 70 72 76 83 96 2102 68 70 74 77 2209 20 25 94 2326 78 84 2504 05 07 14 15 18 19 20 24 26 29 32 35 37 45 54 58 64 67 77 79 81 83 85 89 92 టు 94 2611 12 16 20 24 25 27 31 37 38 41 టు 43 47 50 54 69 2713 37 38 46 64 67 72 74 80 2874 2916 61 3039 41 43 61 65 69 75 80 81 90.

ద్వితీయ శ్రేణి: 2 3 8 10 12 23 24 29 30 36 52 53 72 76 85 95 102 109 112 116 124 135 188 141 151 160 162 163 180 181 189 190 199 200 205 209 210 212 214 220 227 228 231 234 235 237 241టు 244 246 248 251 261 275 284 296 307 314 316 324 325 334 336 347 358 370 377 378 395 396 401 403 427 438 450 453 454 470 471 476 498 513 515 517 523 542 545 553 555 561 573 576 590 591 599 600 603 606 617 618 631 633 637 639 645 648 650 662 665 671 675 681 683 684 688 689 699 702 707 714 725 730 732 750 751 759 769 771 776 779 782 789 799 800 815 817 819 826 829 830 840 867 873 877 879 905 911 918 922 933 940 958 965 970 979 టు 982 987 990 991 1001 6 19 23 24 28 29 37 39 టు 42 49 51 53 62 67 76 77 81 98 1101 3 5 8 19 41 64 67 71 78 75 76 78 79 82 84 88 92 1208 11 13 15 19 22 23 26 28 32 44 59 60 84 86 92 1302 36 49 98 97 1446 51 58 62 79 85 88 91 94 1523 29 45 56 71 75 79 82 83 86 1607 18 63 65 1711 21 26 27 28 41 57 60 77 88 94 1803 8 10 21 24 41 42 44 49 65 66 68 70 78 టు 75 83 95 99 1912 22 31 36 38 41 45 46 50 57 66 88 2000 17 41 42 44 52 66 67 2119 23 25 36 37 42 47 52 57 61 66 72 80 టు 82 91 2218 టు 15 18 24 34 86 43 47 50 54 70 72 76 85 90 2308 10 17 20 టు 22 26 28 34 47 49 58 59 69 టు 72 77 90 2414 17 21 34 35 39 49 61 62 76 77 84 85 87 93 94 96 99 2501 8 10 13 21 25 28 30 31 40 48 56 59 63 65 69 72 74 95 97 99 2602 4 7 9 28 టు 30 33 34 36 45 46 56 59 62 66 68 71 77 84 87 89 91 97 2704 16 19 21 29 30 52 58 60 62 65 85 89 టు 91 96 2803 19 26 27 33 36 48 55 77 టు 79 82 98 2907 14 24 31 34 44 49 63 65 69 73 80 82 87 90 98 3018 17 19 44 48 49 51 64 71 74 79 88 89.

మొదటిహార్టులో ఉత్తీర్ణులు: 4 38 46 47 68 67 78 93 101 117 119 122 143 145 146 149 158 158 164 193 208 211 218 232 249 253 254 257 265 టు 267 273 276 278 285 టు 288 290 291 310 318 318 329 341 346 354 365 367 372 378 376 379 380 382 388 394 397 421 424 431 432 425 439 447 456 459 466 481 484 486 505 టు 508 512 518 520 532 537 టు 539 544 554 562 564 565 567 575 585 588 592 593 604 607 611 618 620 630 647 656 667 672 678 687 691 694 697 721 728 734 739 741 745 747 749 760 768 777 790 796 802 806 808 813 816 824 825 827 828 838 837 841 848 847 848 854 891 902 906 926 944 952 958 960 975 978 984 988 992 997 1008 5 7 11 17 23 30 35 38 48 74 80 82 టు 84 87 96 97 1108 109 111 127 131 132 138 140 142 151 158 177 191 1205 210 233 235 236 246 264 280 288 294 297 299 1305 326 368 378 379 387 398 400 408 409 414 419 421 424 438 441 445 461 477 478 482 టు 484 500 508 515 516 518 519 569 594 598 599 617 620 627 628 632 633 635 638 642 645 652 661 664 675 టు 679 688 685 694 696 698 700 705 706 708 710 712 715 718 720 722 723 730 731 740 742 744 745 749 758 785 795 798 802 814 టు 806 813 టు 815 822 825 826 834 851 854 855 863 864 886 టు 888 892 896 897 916 920 921 924 929 930 979 2006 9 18 26 38 65 89 99 2107 116 132 138 151 158 160 164 171 196 204 211 235 248 262 263 302 316 324 333 341 343 345 346 348 357 360 378 375 379 380 394 400 402 406 418 423 438 440 టు 442 445 446 455 457 458 463 464 467 472 479 481 492 497 502 584 586 588 569 578 584 591 610 622 639 649 660 675 676 681 685 701 702 707 715 724 728 733 735 747 751 758 757 759 766 768 771 773 775 టు 777 781 782 788 792 797 802 804 805 808 809 822 834 838 889 876 994 3029 34టు37 42 47 56 59 82 91 94

రెండ పార్టులో ఉత్తీర్ణులు: 4 7 11 17 19 20 25 28 31 34 38 41 44 46 47 50 54 టు 56 62 టు 64 69 74 75 77 78 81 88 84 89 94 99 100 104 టు 106 111 117 టు 119 122 129 134 136 137 139 148 టు 146 149 150 158 టు 155 157 158 164 166 టు 168 174 175 183 టు 186 191 195 202 టు 204 208 218 225 226 232 236 238 239 247 250 252 టు 254 256 257 259 262 264 265 269 టు 273 276 టు 278 288 286 టు 292 294 295 299 300 304 305 309 310 312 313 315 318 319 321 323 329 టు 332 335 337 339 టు 343 344 346 348 టు 350 352 354 355 357 టు 361 363 టు 366 368 369 371 టు 375 383 టు 385 387 388 394 398 టు 400 402 404 406 408 టు 412 417 419 టు 422 424 425 428 431 437 438 441 టు 444 447 449 456 458 టు 461 464 465 468 469 472 టు 474 478 479 482 484 490 టు 492 499 టు 508 511 512 514 516 525 526 529 532 535 537 543 544 546 548 550 554 560 564 565 567 టు 569 571 572 578 579 582 583 585 593 594 602 605 607 611 612 615 616 620 టు 622 624 టు 626 628 630 636 641 647 649 652 653 656 టు 659 663 664 666 టు 670 672 678 678 టు 680 682 687 690 691 693 694 697 703 712 718 715 717 719 723 724 726 727 729 733 టు 735 739 740 745 టు 749 752 754 757 763 టు 768 772 775 777 780 781 784 786 787 791 792 798 802 804 టు 813 816 823 టు 825 828 831 836 839 941 844 846 టు 849 851 852 854 856 టు 859 862 టు 86 868టు872 875 876 884 టు 888 891 892 894 టు 896 898 899 902 906 908 909 913 915 టు 917 920 921 923 టు 927 929 టు 932 934 టు 939 943 టు 946 949 టు 957 959 టు 964 972 టు 978 984 986 988 998 1002 5 11 15 21 26 30 31 33 34 38 43 44 46 48 50 52 54 టు 61 63 65 66 70 72 78టు80 82 87 89టు 92 94టు 96 1106 07 09 11 టు 14 16 టు 18 20 21 25 టు 27 32 37 39 44 టు 47 49 53 టు 55 58 63 65 66 69 70 72 81 85 టు 87 89టు 91 96 టు 98 1204 05 07 10 12 25 29 33 టు 36 39 40 43 46 48 49 51 టు 53 56 58 61 63 టు 67 70 టు 75 77 టు 80 82 88 85 87 99 టు 1301 05 టు 07 10 టు 18 15 టు 18 22 28 25 36 38 80 82 40 42టు 45 47 51 53 55టు 64 66 68 టు 70 72 టు 76 78 79 84 87 టు 91 94 96 98 టు 1401 03 టు 06 08 టు 14 16 19 21 టు 24 27 31టు 34 37 38 40 41 44 45 47 49 52 56 57 59 టు 61 68 టు 65 67 టు 70 72 78 84 86 87 89 92 93 97 1501 టు 05 07 08 10 12 14 టు 18 20టు 22 24 26 30 33 42 44 46 48 50 టు 52 55 58 60 టు 62 66 68 70 78 76 81 84 88 89 91 98 టు 1601 03 టు 06 08 టు 11 16 17 20 టు 22 25 టు 28 31 టు 33 35 37 టు 39 42 45 టు 48 50 టు 53 56 58 61 టు 64 66 68 72 76 80 81 83 85 86 89 టు 91 94 2900 టు 04 08 టు 13 17 టు 20 23 26 27 30 32 33 37 47 50 52 56 58 62 66 టు 68 71 75 79 81 83 టు 85 89 92 94 95 97 99 టు 3001 03 టు 06 09 10 12 14 18 20 టు 24 28 33 టు 37 38 40 47 52 53 55 57 టు 60 62 63 66 టు 68 73 82 83 85 టు 87 92 టు 94.

మూడవ పార్టులో ఉత్తీర్ణులు: 5 7 31 34 50 54 67 69 93 94 99 టు 101 108 111 121 123 131 136 139 144 156 157 175 182 186 193 194 202 222 224 263 271 305 308 315 330 331 335 338 339 344 363 380 402 408 432 437 462 472 486 538 539 550 575 592 601 604 615 624 636 649 653 657 663 666 679 680 682 690 709 711 712 717 719 721 722 737 738 740 741 754 760 761 764 టు 767 772 796 805 809 827 837 876 899 909 927 932 935 939 945 950 964 1017 31 35 46 48 52 55 56 57 74 79 93 టు 106 20 21 25 26 34 40 46 65 97 98 1201 7 12 40 43 51 52 54 56 61 66 70 71 78 75 78 82 87 89 91 1306 11 21 57 59 62 75 76 90 1444 59 70 72 78 81 టు 83 87 92 97 1519 42 60 66 85 1600 1 6 67 75 81 95 1722 1833 35 45 56 81 1901 2 17 20 25 29 33 టు 35 46 53 54 64 80 84 92 96 99 2007 12 20 21 23 28 36 40 48 టు 50 58 60 69 71 74 94 99 2120 35 50 51 64 69 71 76 78 88 90 94 99 2202 8 21 27 31 33 39 51 62 86 91 2311 2405 7 15 24 38 40 97 2518 27 39 44 46 47 49 52 55 56 78 80 88 2600 3 8 13 14 17 19 26 32 48 49 52 72 74 88 86 88 90 94 95 3700 6 10 17 20 27 32 41 45 47 50 58 73 76 77 82 86 98 3830 37 47 61 80 85 90 92 94 3902 10 19 22 26 27 33 38 42 57 62 66 టు 68 74 76 78 79 83 97 3015 24 26 27 29 42 46 52 56 67 60 68 68 72 83 87 91 92 93.

గ్రూపు 'డి'

ప్రథమ శ్రేణిలో ఎవరూ లేరు.
ద్వితీయ శ్రేణి 1613.
ఒకటవ పార్టు ఎవరూ లేరు.
రెండవ పార్టు 1613 1614.
మూడవ పార్టు 1613 1614.
268 446 488 995 1020 1413 1535 1540 2413 క్రమ సంఖ్యల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.
213 360 297 445 1833 1841 1448 1450 1476 1692 1716 1947 2705 2709 2722 2731 క్రమ సంఖ్యల ఫలితాలు విడిగా వుంచారు.

మార్కుల వివరాలు జాబు రీవ పంపిస్తారు.

### బి. ఏ. (ఆనర్సు)

బ్రాంచి 8 (ఎకనమిక్సు)

ప్రథమ శ్రేణి 10 11 12 22.
ద్వితీయ శ్రేణి 13 టు 21
9 నంబరు అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

బ్రాంచి 2-(ఫిలాసఫీ)

ప్రథమ శ్రేణిలో ఎవరూ లేరు.
ద్వితీయ శ్రేణి 23 24 25 27.
తృతీయ శ్రేణి 26.

### బి. యస్ సి. (ఆనర్సు)

బ్రాంచి 1-ఫిజిక్స్ (మెయిన్)

ప్రథమ శ్రేణి 1 టు 3 5 టు 9.
ద్వితీయ శ్రేణి 10.

బ్రాంచి 2-కెమిస్ట్రీ (మెయిన్)

ప్రథమ శ్రేణి 17 టు 19 21 22 24
ద్వితీయ శ్రేణి 25.

## రాష్ట్ర వార్తలు

### విజయవాడ

విజయవాడ, విద్యార్థి మండలి పత్రము వార్షికోత్సవం శ్రీ బందా కనకలింగేశ్వరరావు అధ్యక్షతన మే 18 వ తేదీ సాయంకాలం రామమోహన గ్రంథాలయంలో జరిగినది. మండలి అధ్యక్షులు శ్రీ వి. సీతారామశాస్త్రి స్వాగత వచనాలు పలికారు. శ్రీ విన్నకోట రామన్నపంతులు, శ్రీ కపిల చిన వెంకటరావు ప్రసంగించారు. తరువాత మండలి సభ్యులు 'నాటకాలు' అను నాటిక ప్రదర్శించారు. శ్రీ కె. ఎస్. కె. వెంకటేశ్వర్లు వందనాలు సమర్పించారు.

### చిత్తూరు

చిత్తూరు పురపాలక సంఘం మే 10వ తేదిని శ్రీ సి. వి. శ్రీనివాసన్ అధ్యక్షతన సమావేశమై, పట్టణంలోని తమిళుల కొరకు కార్యక్రమం డిమాండ్ పోటీసులు ఇంగ్లీషు తెలుగు భాషలలోనే కాక తమిళంలో కూడా ప్రచురించడానికి ఏకగ్రీవంగా తీర్మానించినది. ఈ సందర్భంలో శ్రీ ఎస్. సోమసుందరం వాయకర్ ప్రతిపాదించిన తీర్మానంపై దీర్ఘమైన చర్చ జరిగినది.

### ఖమ్మం మెట్టు

మధిర తాలూకాలో జానకిపురం, పెద్ద తీరవల్లి, నారాయణపురం, చిన్న తీరవల్లి గ్రామాలకు మధ్యగా క్రిందటి ఏడాది పాఠశాలాధ్వనం నిర్మించడం జరిగినది. అభివృద్ధికాళ వారి సహాయంతో కొన్ని చేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ భవనంలో ఈ ఏడాది అయినా పాఠశాల నెలకొల్పి నిర్వహించ వలసినదని ఆ గ్రామం ప్రజలు కోరుతున్నారు. భవనానికి అప్పట్లో ముఖ్య మంత్రిగా ఉన్న శ్రీ బూర్గుల రామకృష్ణరావు ప్రారంభోత్సవంకూడా జరిపారు. కాని పాఠశాల నెలకొల్పడంమాత్రం జరుగలేదు.

ఆ పాలుగు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు కలిపి ఒక మాధ్యమిక పాఠశాల నిర్వహించాలనే ప్రతిపాదన కూడా లోగడ జరిగినది. నూతనంగా నిర్మించిన ఈ భవనంలో దానిని నిర్వహించాలని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ పథకం గతి ఏమైనది తెలియదు. భవనం మాత్రం ఖాళీగా ఉన్నది (స్వ. వి)

### మంగళగిరి

పట్టణ ప్రజాపోషకసంఘ పార్టీ సభ్యులు మే 17 వ తేదిని శ్రీ ఆర్. కె. పాట్టాబత్తుల అధ్యక్షతన సమావేశమై, ఈ ఏడాది కార్యనిర్వాహక వర్గానికి ఈ దిగువ సూచించిన వారిని ఎన్నుకొన్నారు. శ్రీ అంద రామలింగం-అధ్యక్షుడు, శ్రీ గంజి సుబ్బారావు-కార్యదర్శి - కోశాధికారులు మువగాల బుచ్చయ్య, వనిగళ్ళ పాంబళరావు, బాగయ్య, చిరికోటి బాగేశ్వరరావు, కంపా వెంకట తిమ్మారావు సభ్యులు.

మంగళగిరిలో ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగినందున పేద ప్రజల సహాయార్థం వెంటనే చౌకధరల్యాం దుకాణాలు ప్రారంభించమని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించడం జరిగినది. (స్వ. వి)

### హైదరాబాదు

ఇక్కడి చక్కెర ఫ్యాక్టరీలో కొత్తగా నెలకొల్పిన యంత్రాలు చెడిపోయినవి. ఆ కారణంచేత మే నెల 15 వ తేది వరకు దాదాపు 15 రోజులు అవి పని చేయలేదు. చెరకు ఎక్కువ ఆడించడానికి ఈ కొత్త యంత్రాలు నెలకొల్పడం జరిగినది. ఇవి రోజుకు దాదాపు 1000 టన్నుల చెరకు ఆడించగలిగినవి. యంత్రాలు చెడి ఫ్యాక్టరీ నిలిచిపోవడంవలో రైతులవద్ద చెరకు చాల మిగిలిపోయినది. ఎండలు అధికంగా ఉండడంచేత చెరకు ఎండి రసం తగ్గుతూకానికి రావడం లేదు. ఈ పరిస్థితి రైతులకు చాల ఇబ్బంది కలిగిస్తున్నది (స్వ. వి)

## క్రీడారంగం

### ఎమ్. సి. సి. తో వెస్టు ఇండీస్ ఆట డ్రా

రెండవ ఇన్నింగ్సులో పైరడో 66 పరుగులు

లండన్, మే 21 : ఇక్కడి లార్డ్స్ మైదానంలో ఎమ్ సి సి జట్టుకు, వెస్టు ఇండీస్ జట్టుకు జరగుతున్న క్రికెట్ ఆటలో ఈ రోజుతో డ్రా అయినది.

ఎమ్ సి. సి. జట్టు మొదటి ఇన్నింగ్సులో 284 పరుగులకు ఆలౌటు అయ్యారు. ఆతరువాత బాటింగు ప్రారంభించి వెస్టు ఇండీస్ రెండవ ఇన్నింగ్సులో ఆటముగిసే సమయానికి 3 వికెట్లు నష్టానికి 193 పరుగులు చేశారు. వెస్టు ఇండీస్ మొదటి ఇన్నింగ్సులో 6 వికెట్లు నష్టానికి 337 పరుగులు చేసి ఇన్నింగ్సు పరూ ప్రకటించినట్లు ప్రకటించారు.

వెస్టు ఇండీస్ రెండవ ఇన్నింగ్సులో ఓపెనింగ్ బాట్స్‌మెన్ బి. పైరడో 66 పరుగులు, సి. ఎల్. వాల్కాట్ 49 పరుగులు, విస్క్ 49 పరుగులు (నాట్ అవుట్) ఆర్. కన్హాయ్ 18 పరుగులు (నాట్ అవుట్) చేశారు.

### సింహళహాకీజట్టు గెలుపు

మద్రాసు, మే 22 ; సింహళ హాకీ జట్టు గతిపాయంకాలం ఎమ్. సి. సి. మైదానంలో జరిగిన ఆటలో ఒక్క గోలుతో మద్రాసు విశ్వవిద్యాలయం జట్టును ఓడించారు. మద్రాసు మైసూరు రాష్ట్రాలలో పర్యటనమనుచున్న సింహళ హాకీజట్టువారి మద్రాసు పర్యటన కార్యక్రమం ఈ ఆటతో ముగిసినది.

### ఆగాఖాన్ హాకీ

బొంబాయి, మే 21. ఆగాఖాన్ హాకీ టూర్నమెంటులో ఈరోజు జరిగిన రెండు క్వార్టర్ ఫైనల్ పోటీలు డ్రా అయినవి. పట్టణరైల్వే జట్టుకు, ఢిల్లీ ఇండియా టెండెంట్సు జట్టుకు రెండవ కార్యాయం జరిగిన పోటీ, మద్రాసు ఇంజనీరింగ్ గ్రూప్ (బెంగుళూరు) జట్టుకు నాగపూర్ జింఖానా జట్టుకు జరిగినపోటీ డ్రా అయినవి. రెండింటిలోను ఏపక్షమూ వారు గోలుచేయ లేదు.

### ఒకే సంస్థ ఏర్పాటుకు మహిళల హాకీ సమాఖ్య నిర్ణయం

బెంగుళూరు, మే 20. ప్రస్తుతం దేశంలో వున్న మహిళల హాకీ సమాఖ్యను, హాకీసంఘాన్ని, రెంటినీ రద్దుచేసి ఒక్క క్రీడాసంస్థ ఏర్పాటుకు కృషిచేసే నిమిత్తం సమాఖ్య ఉపాధ్యక్షురాలు శ్రీమతి వి. కె. మర్‌పూర్‌కు అధికారమిస్తూ మహిళల హాకీ సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశం యీనెల 16, 17 తేదీలలో తీర్మానించింది. ఈ క్రీడాసంస్థపై అఖిల భారత క్రీడామండలి పర్యవేక్షణ కలిగి వుండాలని సూచించింది. శ్రీమతి మర్‌పూర్ అధ్యక్షత వహించారు. ఏ రాష్ట్రంలో ఏమహిళా హాకీ సంఘం ఎక్కువకాలం నుంచి పనిచేస్తూవుంటే అందులో తదితరులు కలవాలని తీర్మానంలో పుదహరించారు.

### మాస్కోకు భారత వాలీబాల్ జట్టు

కలకత్తా, మే 20 : మాస్కోలో జరుగనున్న యువజన విద్యార్థి ఉత్సవాలలో పాల్గొనే భారత వాలీబాల్ జట్టు (స్త్రీలు, పురుషులు) సభ్యుల పేర్లను వాలీబాల్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్. పి. అరోరా నేడు ప్రకటించారు. క్రీడా ప్రతినిధి వర్గానికి శ్రీ అరోరా నాయకత్వం వహిస్తారు. నిర్వాహకుడు శ్రీ యస్. కె. కాసు.

పురుషుల జట్టులో 15 మంది వుంటారు. అయితే ఇందులో నుంచి 12 మంది నే పోటీలకు ఎన్నుకుంటారు. స్త్రీల జట్టులో కూడా 12 మంది మాత్రమే పోటీలలో పాల్గొంటారు.

మే 17 వ తేదిని శ్రీ ఆర్. కె. పాట్టాబత్తుల అధ్యక్షతన సమావేశమై, ఈ ఏడాది కార్యనిర్వాహక వర్గానికి ఈ దిగువ సూచించిన వారిని ఎన్నుకొన్నారు. శ్రీ అంద రామలింగం-అధ్యక్షుడు, శ్రీ గంజి సుబ్బారావు-కార్యదర్శి - కోశాధికారులు మువగాల బుచ్చయ్య, వనిగళ్ళ పాంబళరావు, బాగయ్య, చిరికోటి బాగేశ్వరరావు, కంపా వెంకట తిమ్మారావు సభ్యులు.

## ఆకాశవాణి

శుక్రవారం, మే 24

హైదరాబాదు
(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్, 7 గె.వా., 7-15 వయోలిన్ ఎం రాధాకృష్ణ (విజయవాడనుంచి రిలే), 7 45 కి. వా., 8 ఆం వా, 8-15 వీణ వా, 8-00 క్వార్టెట్ వాయిస్సెస్, 8 45 భజన.

మ॥ 12 30 భక్తిగానం, 12 50 మ వా., 1. స్త్రీసంపాదన (హిందీ, ఉర్దూ) 1-45 కిశోరి రా, 1-50 తె. వా.

సా॥ 5-30 భజన్, 5-45 హిందూస్థానీ సంగీతపాఠం, 6. స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 తిట్టా, 6-30 గ్రామసీమ, 7 తె వా. 7-15 గ్రామసీమ, 7-30 టి బృంద, టి. ముక్త, టి. అభిరామసుందరి (మదరాసునుంచి రిలే), 9 ఆం వా, 9-15 ఉ. వా., 9-30 గీతావళి, 9-50 రాగ్ సంద్, రాగ్ బసంత్ బహార్, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 వయోలిన్ ఎం రాధాకృష్ణ 7-45 గాంధీదర్శ 8 ఆం వా.

మ॥ 1 గీతమంజరి 1-30 వాద్య సంగీతం1-40 హిం వా. 1-50 తె. వా. 2 క్లారినెట్.

సా॥ 5-30 క్లారినెట్; వై. అప్పారావు 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె, వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 టి. బృంద, టి. ముక్త, టి. అభిరామసుందరి (మదరాసునుంచి రిలే) 9 ఆం వా. 9-15 ముద్రిక (వాటిక) 9-30 గీతావళి 9-50 వాద్యసంగీతం 10 వయోలిన్: యం రాధాకృష్ణ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(819.1 మీటర్లు)

ఉ॥ 6-50 ప్రాభాతం 6-55 కార్యక్రమవివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తె. వా. 7-30 వాద్యస్వరం. ఎం. ఆర్ సురుస్వామి.

మ॥ 12-30 ఆర్. వాకలక్ష్మి 1 మాదర్ నిక్స్ 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె వా 2-10 భక్తిగీతావళి 2-40 వయోలిన్ 2-50 వేణువు: కె. గోపాల్.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5-30 వైజయంతి 6-05 ప్రాంతీయవార్తలు 6-15 వీణ: కె హరిహర అయ్యర్ 6 45 ఆర్ కింగ్‌సులు 7-15 తె వా. 7-30 టి బృంద, టి. ముక్త, టి అభిరామసుందరి 9 జంత్రమేళనం 9-15 తమిళ కార్యక్రమం (తిరుచ్చినుంచిరిలే) 9-30 హుసేన్ సంగీత్ 9-50 గానలహరి 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)
(211 8, 41 82 మీటర్లు)

ఉ॥ 6 50 ఎ బలె, 7 తె. వా, 7-15 సుసన్ సంగీత్, 7-30 ఎ బలె, 8 ఆం వా

(211 3, 31 28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 ఎ బలె, 1. గీతమాలిక, 1-30 ఆం. వా, 1 40 గానమంజరి, 1-50 తె వా, 2 గీతమంజరి, 2-10 ఎ బలె.

సా॥ 5 ఎ బలె, 5-30 గాంధీదర్శ, 5-40 స్థానిక ప్రకటనలు, 6. ఆం వా. 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ బలె, 9 ఆం.వా., 9-15ఆంధ్రప్రసం కం, 9-30 ఎ బలె, 10-30 ప్రసార సమాప్తి.

## మదరాసు ధరలు

మదరాసు, మే 22:

బంగారు బండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎస్వెస్టులబొమ్మ పేల్సుటార్సుతో పవర్ రు. 78 50
షీట్లబంగారం తులం రు. 112.50
వీసమంతి తులం 100 కి రెడి 192.50
చిల్లర ధర రు. 1.94

వేరుశనగ

(551 పౌ॥ 1-8 ఎస్వెస్టులు నిడ్డం కులు మెషిన్ పేల్సుటార్సుతో పవర్ డిసెంబరు రు. 159-168
వేరుశనగనూనె ఎస్వెస్టిల్లర్ టిన్ 8% 500పౌ.) రెడి చిల్లర ధర 842 00
ఇంకాయనూనె (87½ పౌనులు పేల్సుటార్సు అదనం,
అంబుమార్కు రు. 29.50
ఎం. ఎస్. బ్రాండ్ జిన్నా 80 50
రాజా రు. 80.00

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ.) రు. 855

పంచదార

ఫ్యాక్టరీస్ (2 అందరు) 106.13-106-67

### న్యూయార్క్ దూది

అక్టోబరు వాయిదా ధరలు

న్యూయార్క్, మే 21 :
న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు నేటి విధంగా ఉన్నవి:
నేటి ప్రారంభ ధర 34.27
నేటి ముగింపు ధర 34.19


## జయంతి ట్యూటోరియల్ కాలేజి

నెం. 48, హారిస్‌రోడ్డు, పుదుపేట, మద్రాసు - 2.

జయంతి కాలేజిలో జయం నిశ్చయం

గత సెలవన్ల అతులిత ఫలితం.

అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు

మద్రాసు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయముల ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ ఈ కాలేజీ ప్రాణవేదన్లు.
అనేక సంవత్సరాల అనుభవంతో ఆరితేరిన అధ్యాపకులు, మాటలు వేయునేలం.
ఈ విద్యాపీఠము

విద్యార్థుల కల్పకంబు - వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సంతృప్తికరమైన శిక్షణ.
(I) I. A. (II) I. A. Sc. (III) B Sc. (IV) B A.
సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరీ వ్యవస్థపాలతో పాటిగా పర్వ పౌరకల్యాణ గల హాస్టలు
1957 నం॥ సెప్టెంబరు పరీక్షలకు

31-5-57 నుంచి క్లాసులు ప్రారంభం

"తామసించి చేయ దగ దెట్టి కార్యంబు"
వెంటనే దరఖాస్తు పంపండి.

25 నయా పైసలు పోస్టు చీట్లు పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.

జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్.



## ప్రఖ్యాతి




శుభ్రపరచే గుణానికి, అంగరాగాన్ని రక్షించడానికి, శరీరాన్ని అంటి ఉండే సుగంధ కషకష సౌరభానికి కస్‌రా

## ప్రపంచ శాంతికి బుద్ధుని మార్గం

### జయంత్యుత్సవ సభలలో ప్రముఖుల ప్రసంగాలు

వరంగల్లు, మే 14 : "ప్రపంచ శాంతిని కాపాడటానికి, మారణాయుధ పరీక్షలను ఆపివేసి బుద్ధభగవానుడు చూపిన అహింసాయుతమైన మార్గంలో గమించటం తప్పనిత్యంతరం లేదు ఆ సుపుత్రుడు చూపిన జ్యోతి కర్మయోగావ్రతం ప్రయాణం చేసిన మన వాయకులు జాతీకళ్యాణానికీ, విశ్వశాంతికీ కోవిదం చెయ్యగలరని ఆశిద్దాం" అని ఆంధ్రప్రదేశ్ విద్యాధికారి శాఖా మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు నిన్న పట్టణ యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన బుద్ధజయంత్యుత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు ఉత్సవాలు రాష్ట్రంలో పలుచోటుల జరిగాయి.

ఇక్కడ జరిగిన సభకు శ్రీ మాదారి వెంకటరావు అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభానికి ముందు మంత్రిని పట్టణవిద్యులలో ఊరేగించారు శ్రీయుతులు టి. హయగ్రీవాచారి, కె. సుదర్శన్, వెంకట్రామ నరసయ్య మొదలైనవారు ఊరేగింపులో పాల్గొన్నారు

శ్రీ నరసింగరావు తమ ప్రసంగంలో బుద్ధుడు అనేక అవరోధాలకులోనై అహింస, విశ్వప్రేమలను బోధించి పూజనీయుడైనాడనీ, ఈనాట యువకులు కూడా అంతటి దృఢ సంకల్పంతో దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనాలనీ విజ్ఞప్తి చేశారు

పట్టణ చేనేత పారిశ్రామిక సంఘం మంత్రికి సత్కారపత్రం సమర్పించింది.

### సికింద్రాబాదు

మహబూబ్ కళాశాల ఉన్నత పాఠశాలలో పతితిమానవ సేవా సంఘం యాజమాన్యాన ఉత్సవం జరిగింది. హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు ఆచార్య వివాకర్ల వెంకటావధాని బుద్ధుని జీవిత విశేషాలను, ప్రబోధాలను వివరించారు గౌతముడు కర్మ, జ్ఞానమార్గాలు రెంటినీ అనుసరించాడనీ, అయితే జీవహింసతో కూడిన యజ్ఞయాగాది క్రతువులను నిరసించాడనీ ఆయన అన్నారు. ప్రపంచంలోని సమస్త జీవరాసులపై కరుణరసం కురిపించి బుద్ధుడు అష్టాంగమార్గం సూచించాడనీ, దానిని అనుష్ఠించిన ప్రతివారు దివ్యపథం చేరుకోగలరని ఆయన విశ్వసించాడనీ శ్రీ అవధాని అన్నారు. సభాధ్యక్షుడు మాట్లాడుతూ బుద్ధభగవానుడు బోధించిన ధర్మాలు అంతా ఆచరించటానికి వీలైనవికావటట్టి, ఆయన మతం చైనా, జపాన్, బర్మా మొదలైన విదేశాలకు పైతం ప్రాకిందని అన్నారు. తదుపరి కుమారి కుసుమ ఆమె బృందం బుద్ధుని జీవితగాథలను నృత్యం ద్వారా ప్రదర్శించారు. శ్రీ సత్యనారాయణరాజు పతిత మానవ సేవా సమాజం తరపున వారికి బహుమానాలు పంచిపెట్టారు శ్రీ మారిశు బ్రహ్మణ్యం వందన సమర్పణం చేశారు

### విజయవాడ

పూర్ణారంగం చౌక్‌లో శ్రీ పి. కుమారస్వామి వాయకత్వాన బుద్ధభగవానుని విగ్రహానికి పూజలు జరిగాయి రాత్రి శ్రీ బచ్చు పాండురంగారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది "తెనాలాంధ్ర" సంపాదక మండలి సభ్యుడు శ్రీ ఏటుకూరి బలరామమూర్తి బుద్ధుని జీవిత విశేషాలను, ప్రబోధాలను వివరించారు.

### భట్టిప్రోలు

బుద్ధజయంత్యుత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడ 18వ తేదీ ఉదయం బౌద్ధస్తూపంవద్ద ప్రపంచ శాంతిహోమం ప్రార్థనలు జరిగాయి సాయంత్రం శ్రీ చలంచర్ల బ్రహ్మయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీ పాతూరి ప్రసన్నాంజనేయులు, శ్రీయుతులు వి. విటోంపే, స్వామి శివానంద సరస్వతి పంపిన సందేశాలను సభికులకు వినిపించారు. శ్రీయుతులు కోట సుబ్బారావు యం. వి. కృష్ణార్జునరావు, బుద్ధుని జీవిత విశేషాలు తెల్పారు. శ్రీ వంగర వెంకటేశ్వర్లు తాము రచించిన కొన్ని పద్యాలను గానంచేశారు. శ్రీ పాతూరి ప్రసన్నాంజనేయులు తాము వ్రాసిన "ధర్మభిక్షు" అనే నాటికను సభికులకు వినిపించి వందన సమర్పణం చేశారు.

### నందిగామ

ఈ సమీపంలోని ప్రముఖ బౌద్ధక్షేత్రమైన రామిరెడ్డిపల్లి కొండమీద ఉత్సవం జరిగింది ప్రభాతభేరితో కార్యక్రమం ప్రారంభమైంది. రామిరెడ్డిపల్లి ఎలుగుత్రిపాడు మొదలైన గ్రామాలనుంచి దాదాపు 20 ప్రభలతో, మంగళవాద్యాలతో ప్రజలు ఊరేగింపుగా వచ్చారు. కొండపై సాయంకాలం శ్రీ వీరమాను పుల్లయ్య అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు సందూరు హనుమంతరావు, కె. వెంకటరత్నం, ప్రభృతులు బుద్ధుని ప్రబోధాలను వివరించారు సభకు సుమారు 3 వేలమంది ప్రజలు హాజరయ్యారు రామిరెడ్డిపల్లి కొండమీద దాదాపు 30 శాసనాలు లున్నాయి

### వినయాశ్రమం

తిలక్ జాతీయ నవీన విద్యాలయం ఉపాధ్యాయ, విద్యార్థిబృందం ఆధ్వర్యాన జరిగిన ప్రభాతభేరితో ఉత్సవ కార్యక్రమం ప్రారంభమైంది తిరుపతి శ్రీ తుమ్మల బసవయ్య వాయకత్వాన గ్రామంలోను, హరిజనవాడలోను పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం బహిరంగసభ జరిగింది పలువురు బుద్ధజయంతి ప్రాముఖ్యాన్ని వివరించారు

### భీమవరం

శ్రీ రామకృష్ణా ప్రకృతి ఆశ్రమంలో 18 వ తేదీన శ్రీ వెంకట్రామరాజు యాజమాన్యాన బుద్ధజయంత్యుత్సవం జరిగింది శ్రీ కె. సూర్యనారాయణరాజు ప్రభృతులు బుద్ధుని జీవిత విశేషాలను, సంస్కారాలను తెల్పారు అనంతరం బుద్ధుని విగ్రహానికి పూజలు జరిగాయి.

## కొప్పరపు సుబ్బారావు మృతికి సంతాపం

### స్థానం, మాధవాచార్యులు ప్రభృతుల జోహార్లు

గుడివాడ, 16 ఆంధ్రనాటక రంగానికి బహుముఖంగా తోడ్పడి నాటక కళకు పన్నెత్తిన ప్రముఖ నటుడు శ్రీ కొప్పరపు సుబ్బారావు మృతికి తమ గాఢ విచారం వెలిబుచ్చుతూ శ్రీయుతులు మేకా రంగయ్యప్పారావు, కాజ వెంకట్రామయ్య, త్రిపురనేని శివప్రసాదరావు, పసల సూర్యనారాయణరావు యం. జి. మాధవాచార్యులు, స్థానం నరసింహారావు, బందా కనకలింగేశ్వరరావు, డి. వి. సుబ్బారావు, ఇలా వ్రాస్తున్నారు:

"ఆయన సుప్రసిద్ధనాటక కళావేత్త, రచయిత, ప్రయోక్త. వారినిర్యాణ వార్త పిడుగుపాటుగా వినవచ్చినది. వారు నాటక లక్షణాలు కూలంకషంగా తెలిసినవారేగాక ప్రాచ్య పాశ్చాత్య రూపక మర్యాదలు బాగా మథించి నిగ్గు తేలిన ప్రాజ్ఞ విమర్శకుడు, సమర్థ ప్రయోక్త. రోషనార, తారాశశాంకం వంటి ప్రౌఢ నాటకాలు, నేటినటుడు కళకోసం మొదలైన నాటికలు అరిముఖావంటి గేయనాటికలు ఎన్నో వీరు వ్రాశారు. నాటక కళకు సంబంధించిన అమూల్యగ్రంథ భాండారం ఎంతో వీరు సంపాదించారు. ఆంధ్రనాటక కళా పరిషత్తులో వీరికి ప్రముఖస్థానం వుంటూనే వచ్చింది. "శాస్త్రదాస్య" గ్రంథం వీరి శాస్త్ర పాండిత్యానికి నిదర్శనం."

"దుఃఖ సముద్రంలో మునిగివున్న వారి కుటుంబానికి మా సానుభూతి శ్రీ సుబ్బారావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం"

### జంషెడ్‌పూరు ఆంధ్రుల సంతాపం

జంషెడ్‌పూర్, మే 17 జంషెడ్‌పూర్ ఆంధ్రనాటక సాహిత్య సంఘ భవనంలో ఇక్కడి ఆంధ్రులు గత సాయంకాలం సమావేశమై "విఖ్యాత నాటక రచయిత, సంగీత దర్శకుడు ఆంధ్రలో 'లిటిల్ థియేటర్' ఉద్యమ సంస్థాపకుడు అయిన శ్రీ కొప్పరపు సుబ్బారావు" మృతికి సంతాపం వెలిబుచ్చుతూ, వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియపరచుతూ తీర్మానించారు సమావేశానికి శ్రీ వజ్జల శారదాసు అధ్యక్షత వహించారు శ్రీయుతులు పి. ఎస్. వి. కె. రాజు, ఆర్. చలం శ్రీ సుబ్బారావు ఆంధ్ర నాటక రంగానికి చేసిన సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

## లాంచి రవాణా జాతీపరం చేయాలని విజ్ఞప్తి

రాజమండ్రి, మే 16: గోదావరి లాంచిపనివారి సంఘ తృతీయ వార్షిక మహాసభ శ్రీ ఎస్. ఎ నరసింహమూర్తి అధ్యక్షతన కంభంపాటి సత్రంలో జరిగినది. లాంచి రవాణా సర్వీసు జాతీపరం చేయాలని, లాంచి పనివారి జీవితాలు 'ఇన్సూర్' చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానించడమైనది

లాంచి పనివారి వేతనాలు, పనిచేసే కాలం నిర్ణయించడానికి, ఇతర ఉద్యోగ పరిస్థితులు పరిశీలించడానికి ఒక సంఘం నియమించాలనీ, ప్రావిడెంట్ ఫండ్ చట్టం వర్తింపచేయాలనీ కాలువలు, రేవు డాటింపు (ఫెర్రీ) చట్టం సక్రమంగా అమలుపరచాలని, డ్రైవర్ పరీక్షకు హాజరు అయ్యే అసిస్టెంట్ డ్రైవర్లకు కనీస విద్యా అర్హతలకు సంబంధించిన నిబంధనలు వర్తింపచేయరాదని కోరుతూ మహాసభలో మరికొన్ని తీర్మానాలు చేయడమైనది.

ఈ ఏడాదికి కార్యనిర్వాహక వర్గానికి ఈ దిగువ సూచించినవారిని ఎన్నుకొనడమైనది. శ్రీ ఎ. వి. రమణయ్య-అధ్యక్షుడు, శ్రీ పి వీరభద్రరావు, శ్రీ ఎస్ ఎ. నరసింహమూర్తి - ఉపాధ్యక్షులు, శ్రీ బి బలరామమూర్తి-కార్యదర్శి, శ్రీ బి కోటేశ్వరరావు - సహాయ కార్యదర్శి, శ్రీ ఎస్ అప్పలరెడ్డి-కోశాధ్యక్షుడు, మరి 9 మంది సభ్యులుగా ఎన్నికైనారు

## నేరస్థుని అరెస్టు: చోరసొత్తు స్వాధీనం

బందరు, మే 15 ఇనుగుదురు పేటలో జనవరి 20 మార్చి 15 తేదీలలో పైటె దుకోణాలు పులుగొట్టి దోపిడీచేసిన నేరానికి యీనెల 11 వ ఒక మలయాళీ యువకుని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. సూర్యనారాయణ అరెస్టుచేశారు. దొంగిలించబడిన సామాన్లను కొన్నిటిని కనిపెట్టుకున్నారు ఇతనికి నోప్పడిన మరోఇద్దరు పరారీ అయ్యారు.

హించారు సాయంత్రం బహిరంగసభ జరిగింది పలువురు బుద్ధజయంతి ప్రాముఖ్యాన్ని వివరించారు



చిత్తూరుజిల్లా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన బిరాల ఉన్నతి పాఠశాల యువతీ శిక్షణ శిబిరానికి శ్రీ ఎ. వి. నాయుడు (జిల్లా విద్యాధికారి పర్సనల్ అసిస్టెంటు) ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.



గుడివాడలోబూరా పెదనుద్దారి "ఫ్రెండ్స్‌క్లబ్", శ్రీ సూరిక్కి వెంకటేశ్వరరావు పశ్చిమ జర్మనీలో భారత ప్రతినిధిగా నియమితులైనందుకు చేసిన సత్కారసందర్భంలో.

టాగూరు వార్షికోత్సవాల సందర్భంలో ఇండియన్ నేషనల్ థియేటర్ (హైదరాబాదు) ప్రదర్శించిన "బలిదానం" నాటకంలో నటీనటులు

మాస్కోలోని ఛాంపియన్ స్కీ కౌన్సర్ హాలులో ఇటీవల జరిగిన ప్రపంచ చతురంగం ఛాంపియన్ షిప్ పోటీలో బాట్వినిక్‌ను ఓడించిన వసీలీ స్మిస్లావ్, ఆయన సతీమణి (పోటీ ముగిసినతరువాత హాలు ముఖద్వారం వద్ద ఉండగా తీసిన చిత్రం.)

శ్రీ కె. రాజారాం నాయుడు: తెమిళనాడు కాంగ్రెసు సంఘం.

## మానవాభ్యుదయానికి భారతీయులతోడ్పాటు

### జయప్రకాశ్ వివరణ

తిరుపతి, మే 17 మానవజాతి అభ్యుదయానికి తోడ్పడగలిగే సాధనసంపత్తి మనదేశ ప్రజలకున్నది. ఋషుల కాలం నుంచీ ఈనాటి వరకూ ఉత్తమ సంప్రదాయాలను ఆశయాలను నిరంతరం గాంధీజీ, వినోబా బావంటివారు బోధించారు ఉండటమే దీనికి కారణం. ఎప్పటికైనా మన ఆశయాలే ప్రపంచ శాంతికీ, సౌఖ్యానికీ శరణ్యం" అని భారత ప్రజాసోషలిస్టు పక్షనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న సాయంత్రం "తిరుపతి ఫోరం"లో ప్రసంగిస్తూ అన్నారు.

సంస్థ అధ్యక్షుడు శ్రీ ఇ. మునుస్వామినాయుడు సభకు అధ్యక్షత వహించారు శ్రీ ఎం. బలరామరెడ్డి సభికులకు స్వాగతంచెప్పి స్వాతంత్ర్య ఉద్యమంలో శ్రీ జయప్రకాశ్ నిర్వహించిన పాత్రను వివరించారు.

శ్రీ జయప్రకాశ్ తమ ప్రసంగంలో ఇలా చెప్పారు "నన్ను ప్రధాని శ్రీ నెహ్రూతో పోల్చి, ఆయన తరువాతి ప్రధాని కావలసిన వాణ్ణిగా అనేక మంది మాట్లాడుతూ ఉండటం పరిపాటయింది. నా హోదాని నాయకత్వం క్రింద పనిచేసిన మనం ఈనాడు రాజకీయాలంటేనూ, రాజకీయ హోదాలంటేనూ లేనిపోని గౌరవం చూపటం కోదగినదీ. ప్రభుత్వంలో ఏదో ఒక పెద్దహోదా సంపాదించినంత మాత్రాన దేశంలో ఉన్న చిక్కులన్నీ తొలగిపోతాయని తోచినట్లయితే గాంధీజీ భారతదేశానికి మొదటి ప్రధాని అయ్యేవాడు

ఈనాడు ప్రపంచరాజకీయవేత్తలలో అగ్రగణ్యులైన శ్రీయుతులు నెహ్రూ, బుల్గానిన్, టిటో, ఐసెన్‌హోవర్, డైట్ స్కర్ల్, చౌవన్ ప్రభృతులు ప్రజల ముందు ఉంచుతున్న సిద్ధాంతాలు అభ్యుదయ నిరోధకంగా ఉన్నాయి. ప్రభుత్వానికి ప్రజలు ఎప్పటికప్పుడు మరింత అధికారాన్ని కట్టబెడుతూ వచ్చటమే వీటి భావం. భవిష్యత్తులో వివాహాలు నెయించే బాధ్యతలను కూడా మేజర్లేట్లు నిర్వహించే దుర్దినం వస్తుందేమోనని నాకు భయంవేస్తూ ఉంటుంది ఇలాంటి సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయంగా మహాత్ముడు మన ముందు మహత్తరమైన ఒక ఆశయాన్ని ఉంచాడు ఈ ఆశయసాధనతో సమానానికి పరిపూర్ణ స్వాతంత్ర్యం లభిస్తుంది"

శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ వందన సమర్పణం చేశారు.

## రాష్ట్రమంతటా 1857 విప్లవ శతవార్షికోత్సవాలు

### స్వాతంత్ర్య యోధులకు శ్రద్ధాంజలి: గోవా దాస్య శృంఖలాలు భేదించాలని విజ్ఞప్తి

గుంటూరు, మే 18 : ప్రథమ భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొని వీరస్వర్గమలంకరించిన యోధావయోధులు రాణీఝాన్సీ లక్ష్మీబాయి, శాంతియాతోపే, బహదూర్‌షా, ప్రభృతులకు రాష్ట్రమంతటా ప్రజలు 1857 విప్లవ శతవార్షికోత్సవాల సందర్భంలో శ్రద్ధాంజలి ఘటించారు. అనేకచోట్ల పూర్ణగింపులు, సభలు జరిగాయి భారతదాస్యానికి చిహ్నంగా మిగిలివున్న పోర్చుగీసుల ఆధిపత్యాన్ని తుదముట్టించి గోవాను దాస్యవిముక్తం చేయాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

గాంధీపార్కులో జనసంఘ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. శ్రీ జూలూడి యజ్ఞనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ జి. వి. యల్. నరసింహారావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, ఆచారవ్యవహారాలపై ఆంగ్లేయులు దండెత్తిడంతో ఒక్కుమ్మడిగా 1857లో విప్లవం లేచిందని, అయితే స్వార్థపరులు, అనైక్యత, మూలంగా అది విఫలమైందని అన్నారు. ఆనాటి ప్రజల భీకరప్రతిజ్ఞ 1947 నాటికి ఫలించిందని, చెప్పారు.

కళ్యాణపట్టు కాయకులు శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణ మాట్లాడుతూ 1857 విప్లవాన్ని అణచివేసిన ఆంగ్లప్రభువులు, వారి వారసులు, ఆంగ్ల సామ్రాజ్య ప్రతిష్ఠాపకుల పేరును తుడిచివేసి అమరయోధుల పేరును మన నగరాలలోని రహదారులకు - పెట్టాలని సూచించారు గోవా, కాశ్మీరులను శీఘ్రవిముక్తం చేయాలని, మాతృదేశంలో లీనం చేయాలని కోరారు.

శ్రీ పసరం నాగేశ్వరరావు, శ్రీ వి. వీరరామయ్య, శ్రీ చింతపల్లి జగన్నాథం వుపన్యసించారు. శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వరరావు వందన మర్పించారు. రాత్రికి శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్య వ్రాసిన "పృథ్వీరాజ్" నాటకం ప్రదర్శించారు

11 వ తేదీన జరిగిన సభకు శ్రీ వీరరాజా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీ వావిలాల సోమయాజులు శాంతియాతోపేసరించి ప్రసంగించారు శ్రీమతి యామర్తి సరోజినీదేవి గానకచేరి జరిగింది.

10 తేదీ సభకు శ్రీ వీకాఅంజనేయులు అధ్యక్షత వహించారు. గోవా సత్యాగ్రహి శ్రీ జగన్నాథరావ్ తోషి సభను ప్రారంభిస్తూ 1857 లో ప్రజలు స్వాతంత్ర్య సమరం సాగించి విఫలులైనా వారు రగుల్కొల్పిన జ్యోతి ఆరిపోకుండా యాజ్ఞాధారతాన్ని పురికొల్పి అచిరకాలంలోనే జాతీయ సంస్థకటి ఏర్పాటు గావడానికి స్వాతంత్ర్య పోరాటం తిరిగి సాగించి దాస్య శృంఖలాలు ఛేదించడానికి తోడ్పడిందన్నారు. గోవా విలీనం పూర్తికావంతవరకు 1857 పోరాటం పూర్తి కాలేదన్నారు. కనీసం యీ ఆగస్టు 15 లోగా నయినా అది జరిగితీరాలన్నారు శ్రీ జూలూడి యజ్ఞనారాయణ వందన మర్పించారు

రాత్రి కాగడాలతో వూరేగింపు జరిగింది

### తెనాలిలో శివాజీ విగ్రహ ప్రతిష్ఠ

భారతీయ జనసంఘం యాజమాన్యాన 1857 స్వాతంత్ర్య సమర వార్షికోత్సవం జరిగింది. శివాజీ విగ్రహాన్ని పూలేరించి గాడిభావి వద్దనున్న పార్కులో గోవా సత్యాగ్రహి శ్రీ జగన్నాథరావు తోషి ప్రతిష్ఠించారు రణరంగ చౌకులో శ్రీ జూలూడి యజ్ఞనారాయణశర్మ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. జగన్నాథ తోషీగారు 1857 స్వాతంత్ర్యం సమర చరిత్రను గురించి మాట్లాడారు. కె. తారాచార్య యన్. మల్లికార్జునరావు, కె వెంకటేశ్వరరావుమైనంపాటి వెంకటనారాయణ గారలు వివిధ పార్టీల తరపున మాట్లాడారు.

### అనపర్తి

1857 స్వాతంత్ర్య సంగ్రామ శతాబ్ది ఉత్సవాల సందర్భంలో శ్రీ జగన్నాథాచార్యులు అధ్యక్షతన సభ జరిగింది ఆ సంగ్రామ ఘట్టాలను వీరుల చరిత్రను వారి సంకల్పమును వివరిస్తూ పలువురు ప్రసంగించారు.

శ్రీ రెంటాల మల్లికార్జునరావు వందన సమర్పణ చేశారు.

### పైడిపాడు

ప్రాథమికోన్నత పాఠశాలలో 10వ తేదీ ప్రథమ స్వాతంత్ర్య పోరాట శతవార్షికోత్సవము శ్రీ ఆర్. ముసలయ్య అధ్యక్షతన జరిగినది. శ్రీ ఆర్. శ్రీరాములు పోరాటం గురించి ప్రసంగించారు.

అధ్యక్షుడు రెడ్‌క్రాస్ నిధికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వై. విక్రమయ్య రెడ్‌క్రాస్ ప్రాముఖ్యాన్ని వివరించారు. పలువురు విద్యార్థులు కూడా మాట్లాడారు. చి॥ కె. హనుమంతరావు కె. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

### గంగవరం

శ్రీకొండయ్యగ్రంథాలయ భవనంలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ శతాబ్ది సభ జరిగింది. శ్రీ పిన్నంరాజు వెంకట నరసింహరాజు అధ్యక్షతన వహించారు. శ్రీ మంతెన వెంకట కృష్ణంరాజు సభా విచ్చేసిన వారిని స్వాగతం చేశారు. శ్రీ గరుగు కనకం సభను ప్రారంభించారు. శ్రీ మంగిపూడి లక్ష్మీపతి భారత స్వాతంత్ర్య సమర చరిత్రను విపులముగా చర్చించారు. స్వాతంత్ర్య సమరములో అసువులు గోల్పోయిన వీరులకు శ్రద్ధాంజలి అర్పించారు.

### వరంగల్లు

1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సమర శతదినోత్సవాలు ఈనెల 10వ తేదీన "మాధవ నిలయం"లో శ్రీ సుబ్బారావు అధ్యక్షతన శ్రీ వాసవీ గ్రంథాలయంలో శ్రీ కె. లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగాయి పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ టి. సూర్యనారాయణమూర్తి, శ్రీ పాములపర్తి పద్మాకరరావు, కె. కొండలరావు, ఆర్. మృత్యుంజయలింగం, శ్రీ రామలింగం మొదలగువారు 1857 విప్లవాన్ని గూర్చి ప్రసంగించారు.

### రాజమండ్రి

1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సమరశత వార్షికోత్సవము 'గాంధీ విద్యాలయ' విద్యార్థి బృందం నిర్వహించారు. శ్రీ యం. వి. యస్. ఆర్. శర్మ అధ్యక్షతన జరిగింది. శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావు, శ్రీ కంటెద్దు పంకజాక్షి పూర్వతీరం శ్రీ ముదిగంటి సత్యనారాయణ, విద్యాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి, విద్యార్థులు శ్రీ మంచిరాజు రామబ్రహ్మం, శ్రీ ఉండవల్లి చిదానందం, శ్రీ ఎ అప్పారావు మొదలగువారు ప్రథమ భారత స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యోధులు బహదూర్ షా, శాంతియాతోపే నానాసాహెబ్, ఝాన్సీ లక్ష్మీబాయి ప్రభృతులవీరచరిత్రను సంస్మరించి తమభక్తిపూర్వక జోహారులర్పించారు.

### ఉరవకొండ

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ శతవార్షికోత్సవాల సందర్భంగా ఇక్కడ యీనెల 10 వ శ్రీ బి. బసప్ప పాత బస్సు స్టాండులోని పతాకస్తంభంపై జాతీయపతాకను ఆవిష్కరించారు స్వాతంత్ర్య సమర యోధులకు ప్రతిరూపమైన గాంధీజీ శ్రీ చిన్నరామప్ప పూలమాలవేసి పూజించారు

సాయంకాలంబహిరంగసభ జరిగింది పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ సుర్రం చిన్న వెంకన్న అధ్యక్షత వహించారు. జాతీయగీతం ఆలాపించుతుండగా స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వీరులపల్లు వినయ గౌరవములు పాటించి సభికులు తేచి నిలబడి మౌనం పాటించారు. తర్వాత విప్లవ చరిత్ర, కారణాలు, నాటి పాంథీక జీవనం, బ్రిటిషువారి రుర్మార్గాలు, అమరయోధుల జీవితాలు గురించి శ్రీ బి. బసప్ప (ప్రజా-సోషలిస్టు పార్టీ) శ్రీ బంగారు రామిరెడ్డి (తెలుగు కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ బంకా చిన్న రామప్ప, శ్రీ బి. కె. ఆదినారాయణరెడ్డి (కమ్యూనిస్టు నాయకుడు) ప్రసంగించారు. అధ్యక్షులు వందనసమర్పణచేశారు

## వెంకటగిరి ఆసుపత్రి

### పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

వెంకటగిరి, మే 21. పట్టణకాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వంటరంగయ్య ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు.

"వెంకటగిరి పట్టణంలో యిప్పటికి 50 సంవత్సరములక్రిందట రాజా శ్రీ వి. కృష్ణబహదూర్ ఒక ఆసుపత్రిభవనమును కట్టించి దానిని 10 వేల రూపాయలు నిధితోటి ప్రభుత్వమునకు స్వాధీనపరచినారు. అది మెదలు జిల్లాబోర్డు యాజమాన్యమున కృష్ణబహదూర్ ఆసుపత్రి అను పేరుతో యీ దివిటి పరకు జరుగుచున్నది. అదినుంచియు జిల్లాలో, నెల్లూరుగాక, అసిస్టెంటు సర్జను కలిగియుండినట్టి ఆసుపత్రి యిదియే వారి తిర్వాతి రాజా గారికి మారుగు సుమారు 85 ఏళ్లక్రిందట ఆ ఆసుపత్రి ఆవరణలో ప్రసూతివిభాగము కట్టించినారు. కానీ ఊరిలో ఘోషాఆసుపత్రి ఒకటి ఏర్పడినందున, ప్రసూతి విభాగము పనిచేయుటలేదు డాక్టరుగారు అంగులో నివసించుచున్నారు.

1956 అక్టోబరులో యీ ఆసుపత్రిని ప్రభుత్వము తీసుకొని తాలూకా ఆసుపత్రిగా నడుపునట్లు ఉత్తర్వులు చేసినారు. 13-11-1956 వ ముఖ్యమంత్రి వెంకటగిరికి విచ్చేసిన సందర్భములో వెంకటగిరి ఆసుపత్రిని గవర్నమెంటు వారుస్వాధీన పరచుకొన్నారు. అదివేమే ఘోషా, ఆసుపత్రిని రాజాగారు ముఖ్యమంత్రికి స్వాధీన పరచినారు. ఈ ఘోషా ఆసుపత్రి వూరి బయట ఒక పైలుదూరములో వున్నది ప్రజలకు అందుబాటులో లేక కొందరు మాత్రమే అక్కడికి పోవుచున్నారు. జిల్లాబోర్డు ఆసుపత్రి వూరి మధ్య అది అందుబాటులో వుంటూవున్నది. ఈ ఆసుపత్రిని ఎత్తివేసి వూరి బయట ఘోషా ఆసుపత్రి ఆవరణలో పెట్టదలచినట్లు వింటున్నాను. అట్లు చేయుటచే ప్రజల కందరికీ యిబ్బంది కలిగించినట్లగును.

ఆసుపత్రిని అన్ని సౌకర్యములతోటి నడిపింపవలె వనియు కోరుచున్నాను. 1-11-56 నుంచి నేటి వరకూ ఆసుపత్రిలో మంచులు వగైరాలు, యితర సౌకర్యములు లేక రోగులు బాధపడుచున్నారు. గౌవ సత్యరమే తగు చర్యలు గైకొన ప్రార్థన."

## వరంగల్ ఆయుర్వేద కళాశాల ఆర్థికస్థితి

### సవ్యంగా లేదని పాలకవర్గం ప్రకటన

వరంగల్లు, మే 16. ఆనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాలకు గత సంవత్సరం ప్రభుత్వం, పురపాలకసంఘం, పుర ప్రముఖులు ఇచ్చినట్టి వాగ్దానాలు చేసిన విరాళాలు సక్రమంగా వెల్లించనందున కళాశాల ఆర్థికపరిస్థితులు సంతృప్తికరంగా లేవని నిన్న జరిగిన పాలకవర్గ సమావేశంలో స్పష్టం చేశారు.

సభకు డా॥ టి. నరసింహాచారి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఆయుర్వేదవైద్య ప్రత్యేకోద్యోగి కూడా హాజరయ్యారు.

విద్యార్థులు ప్రత్యేక శిక్షణ గరిచేందుకు వీలుగా మహాత్మాగాంధీ స్మారక ఆస్పత్రిలోని ఆయుర్వేద విభాగాన్ని కళాశాల సమీపంలో ఉన్న భవనంలోకి మార్చాలని కొందరు సభ్యులు సూచించారు. కళాశాల నిర్వహణ మరింత సమర్థంగా జరిగేందుకు పాలకవర్గంలోకి మరో ముగ్గురు సభ్యులను చేర్చుటకే అవకాశాన్ని అధ్యక్షులకు కలిగిస్తూ సమావేశంలో తీర్మానించారు.

పాలకవర్గ చర్చలో శ్రీయుతులు టి. హయగ్రీవాచారి, ఎం. ఎస్. రాజలింగం, చందాకాంతయ్య, కె. లక్ష్మీనారాయణ, మాదిరాజు రామకోటేశ్వరరావు, ఎం. రామానుజాచారి, డా॥ వి. వీరభద్రరావు, వి. గుండమూర్తి, డా॥ టి. ఎస్. మూర్తి, వి. చంద్రమౌళీశ్వరరావు, ఎం. వీరలింగం శాస్త్రి పాల్గొన్నారు.

కళాశాలకు అవసరమయ్యే భవనం విరాళాలుగా సేకరించేందుకు విడుదలకు సభ్యులలో ఒక సంఘాన్ని నియమించారు. (స్వ. వి.)

## అభివృద్ధిశాఖలో ఆయుర్వేద వైద్యులకు స్థానం

మహబూబ్‌నగరం, మే 15 ప్రజల ఆరోగ్యంతోపాటు శీలాన్ని పెంపొందింపచేసే ఆయుర్వేదవైద్యాన్ని ప్రచారంలోకి తెచ్చే నిమిత్తం సమాజసేవా కేంద్రాలలో ఆయుర్వేద వైద్యులను నియమించాలని ఈనెల 10, 11 తేదీలలో ఇక్కడ సమావేశమైన జిల్లాలోని ఆయుర్వేద వైద్యులు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

సభకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు శ్రీ వి. టి. వి. రామానుజస్వాములు అధ్యక్షత వహించారు. శ్రీ టి. నాగప్ప సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ ప్రకాశచంద్ర శతవధి సభను ప్రారంభించారు.

మొదటిరోజున ధన్వంతరిప్రార్థనతో సభ ప్రారంభమైంది. శ్రీ శతవధి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: అన్ని శాస్త్రాలలోను ఆయుర్వేదం ప్రధానమైంది వచ్చిన వ్యాధికి చికిత్స చెయుటమేకాక, అసలు అవ్యాధికి నిరోధించటానికి ఆయుర్వేదం కృషి చేస్తుంది చతుర్విధ పురుషార్థాలను సాధించటానికి ఆరోగ్యం అవసరం. దాన్ని లభింపచేసే శాస్త్రం ఆయుర్వేదం. వివిధ వైద్య ప్రణాళికలు కేవలం శరీరాన్నే దృష్టిలో ఉంచుకుని చికిత్సలను సూచిస

## గంటల పంచాంగం

శ్రీ హేమలంబ సం॥ వైశాఖ బ॥ నవమి 1957 మే 23 గురువారం
సూ॥ నవమి 14-0 పూర్వా రా 8-17
సూర్యో 7-48 అ 2-30 సు.
బ॥ దశమి మే 24 శుక్రవారం
సూ॥ దశమి 15-57 ఉ పూర్వా
సూర్యో 18-49 అ 15-34 సు.

ఆంధ్రపత్రిక

ఒకటే ఉంది మొదలింపక
కరకర ఉత్రియము శర మనంబున కగు రా
జొరుంబడ నవిపేయుటనికి
కళాతులను కరకుదళ్ళ పశమంబెల్లన్
(మహాభారతము)

హేమలంబ సం॥ వైశాఖ బ॥ నవమి
గురువారం

## ఆర్థికమంత్రి బాధ్యత

కొత్త పన్నులపై శ్రీ రాజగోపాలాచారి విమర్శలకు ఏమి సమాధానమిస్తారని పత్రికా విలేఖరులు అడగ్గా శ్రీ రాజగోపాలాచారి తన మిత్రవర్గంలో చేరినవారుకారు అని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వ ఆర్థికమంత్రి ఇవ్వవలసిన సమాధానము కాదు ఇది. విమర్శలను సద్భావంతో గ్రహించి, వాటికి సహృదయంతో సమాధానము ఇవ్వలేనివారు బాధ్యతగలపదవులలో వుండతగరు. శ్రీ కృష్ణమాచారి సమర్థులే; ప్రతిభావంతులే. కాని ఆర్థికమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించడానికి సామర్థ్యము, ప్రతిభ, ప్రజ్ఞ మాత్రమే చాలవు. ఇతరుల అభిప్రాయాలను తెలుసుకోకలిగిన శక్తి, ఇతరుల విమర్శలను అర్థం చేసుకోగల మనస్సు ఉండాలి. మిత్రకోటికి చెందినవారిని ఒక విధంగానూ, శత్రుకోటికి చెందినవారిని మరోవిధంగానూ చూచే దృష్టి ఎంతమాత్రము పనికిరాదు. ఆవేశంలో ఇచ్చిన ఈ సమాధానానికి ఆర్థికమంత్రి తుదకు విచారపడియుందురు.

దేశములోని అన్ని పక్షముల వారు, అన్ని వర్గములవారు ఆర్థికమంత్రి ప్రతిపాదనలను నిశితంగా విమర్శించారు. వీరందరూ తన హితవుకోరేవారు కాదు గనుక ఆ విమర్శలను లక్ష్యపెట్టనని ఆర్థికమంత్రి వాదించడానికి వీలులేదు. ఈ ప్రతిపాదనలలో ఆర్థికమంత్రి స్వయంగా చేసినవి కొన్ని, వారికి తెలియకుండా జరిగిపోయినవి మరికొన్ని వున్నట్లు వారి మూలముననే వెల్లడి అవుతున్నది. వార్తాపత్రికల కాగితముపై దిగుమతి పన్నును మూడు రెట్లు పెంచారు. ఈ సుంకాన్ని పెంచాలని ఆర్థికమంత్రి అనుకోనేలేదు. ఏమో పొరబాటున అచ్చుపడింది అని తరువాత ఆర్థికమంత్రి ఈ ఉదంతాన్ని స్వల్పంగా, సులభంగా తేల్చివేశారు. ఆలోచనలకు కాంక్ష మాతృక!

ఇక కిరసనాయిలుపై సుంకాన్నిగాలనుకు 1.25 పయా పైసలే కాము పెంచినా, కిరసనాయిలు ధర ఎందుచేతనో ఎక్కువగా పెరిగిపోయిందని, రెండు రోజులు ఎక్కువ ధరకు కిరసనాయిలు కొన్నవారిపట్ల పానుభూతి తెలుపుతున్నారని ఆర్థికమంత్రి ప్రకటించారు. ఇందువల్ల మరొకవిషయము కూడా వెల్లడి అవుతున్నది. ఆర్థికమంత్రి వేయదలచిన పన్నులు ఏమిటో విచారించుకున్నారు గాని ప్రజల జీవితంపై వాటి ప్రభావం ఎలావుంటుందో ఊహించుకొనడానికి ప్రయత్నమైనా చేయలేదు. ప్రభుత్వాదాయాన్ని పెంపొందించడమే ఆర్థికమంత్రి పనిగాదు. ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయాన్ని రాబట్టడంలో ఏ లైసంత తక్కువమందికి మాత్రమే 'బాధ' కలిగేటట్లు చూడవలసివుంటుంది. అదనపు పన్నులను, అధికపన్నులను భరింపవలసినవారి సంఖ్య సాధ్యమైనంతవరకూ తక్కువగా వుండేటట్లు చూడాలి. కాని ఆర్థికమంత్రి ఈ 'యుగం'వారినే గాక ముందుయుగం వారిని కూడా వదలలేదు. 'సంపద పన్నును, వసూలుచేయడం ప్రారంభించిన తరువాత ఆర్థికమంత్రికి ఈ విషయం బోధపడుతుంది.

ముప్పయిలక్షల రూపాయిల ఆస్తిని సంపాదించి అంతటితో ఆర్జనను విరమించుకునిఆ ఆస్తిని పెట్టుకుతింటూ వుండామనుకోరాదని ఆర్థికమంత్రి హెచ్చరించారు. ముప్పయిలక్షల రూపాయిలు ఆస్తిని చేర్చడంతో తృప్తిపడినవారు రెండుమూడు సంవత్సరాలు గడచిన తరువాత ఆస్తిని అమ్ముతూ ప్రభుత్వానికి పన్నులు చెల్లింపవలసి వుంటుంది అని శ్రీ కృష్ణమాచారిగారు వెల్లడించారు. అంతటితో వారు ఆగలేదు. "ఇది సోషలిజం కాకపోతే ఏది సోషలిజం అవుతుందో తెలియదు" అని అన్నారు. ఆస్తులు అమ్ముకొని పన్నులు చెల్లించడం సోషలిజం కాదని, పన్నులు చెల్లించడం వల్ల ఆస్తులు హరించిపోతే సమాజంలోని ఆర్థిక హెచ్చుతగ్గులు తొలగిపోగలవని భావించడం భ్రమ అని ఆర్థికమంత్రికి చెప్పవలసివస్తున్నందుకు విచారిస్తున్నాము.

దేశములోని "ధనికులు" అందరి ఆస్తిని పూర్తిగా స్వాధీనము చేసికొని, లేదా అందరి ఆస్తిని సంపదను వశపర్చుకొని అందరికీ తిరిగి సమంగా పంచిన సమాజంలో 'ఆర్థికసమానత్వం' ఏర్పడవచ్చునుగాని కాంగ్రెసు, భారతప్రభుత్వము లక్ష్యిస్తున్న 'సోషలిస్టు సమాజము' ఏర్పడదు.

తమకు తెలియక వార్తాపత్రికల కాగితంపై పడిన అదనపు దిగుమతి సుంకాన్ని, తమకు తెలిసి, తమ ఆలోచనలకు విరుద్ధంగా పరిణమించిన కిరసనాయిలు పన్ను హెచ్చింపును మాత్రము రద్దుచేయగలమని, ఇతర ప్రతిపాదనలలో మార్పులు చేయలేమని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. కాని పార్లమెంటు ప్రమేయంవల్ల, కాంగ్రెసువారు చర్యలవల్ల ఈ పన్నుల ప్రతిపాదనలలో మార్పులు రాగలవనే ఆశిస్తున్నాము. ఆ మార్పులను ఆర్థికమంత్రి అంగీకరించ గలరని, సహృదయులై స్వీకరింపగలరని విశ్వసిస్తున్నాము.

## అమెరికా నుండి భారతానికు పత్తి ఎగుమతి

వాషింగ్టన్, మే 20: ఏప్రిల్ నెలలో పన్నెండు ప్రతిని భారతదేశానికి అమ్మినట్లు అమెరికా వ్యవసాయ శాఖ ప్రకటించింది. రవాణాలోపలా దీని విలువ 86 లక్షల 66 వేల డాలర్లు ఉంటుంది. ఈ విషయమై భారత ప్రభుత్వం కొనుగోలుదారులను తెలియజేయవలసివుంది అనికూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## మత ఉపన్యాసం

మద్రాసు మే 22: రేపు 28వ తేదీ సాయంత్రం 6-30 కు పన్నియ రేవాంపేటలోని 81 ఎల్డామ్స్‌రోడ్డు "వారణాసి"లో శ్రీ పోమయాజులు వెంకటాచలంశాస్త్రి "సంధ్యోపాసనము" అనే విషయంగురించి ఉపన్యసిస్తారు.

## ఎక్సైజు సుంకాల పెంపుకు కాంగ్రెసు సభ్యుల విమర్శ

### పల్లెప్రజలపై భారం తగ్గించాలని పార్టీ సమావేశంలో అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 21: ఈ సంవత్సరం ఆయవ్యయ అంచనాల నివేదికలో, ఎక్సైజు సుంకాలు పెంచినందుకు, పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ సభ్యులు విమర్శించినట్లు తెలిసింది.

పల్లెప్రజలపై భారం పడకుండా చేసేందుకు రైలు ప్రయాణాల్లో మొదటి 50 మైళ్ళకు ఛార్జీలు పెంచవద్దని, పోస్టుకార్డుధర యిప్పుడున్నట్లే ఉంచాలని కోరారట.

రెండవపర్యాయ మళ్ళీ ఇవాళ జరిగిన పార్టీ ఇష్టాగోష్ఠి సమావేశంలో, ఆయవ్యయ అంచనాలపై 14 మంది సభ్యులు మాట్లాడారు. వీరిలో యిద్దరు ముగ్గురు, ఉప్పుపై పన్ను వేయాలని రాజ్యసభలో శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ చేసిన సూచనను బలపరచారు. మిగతా అందరు ఈ సూచనను వ్యతిరేకించారు. శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, పార్టీ సమావేశంలోకూడా ఉప్పుపై పన్ను వేయాలని మళ్ళీ కోరిందట. ఆయవ్యయ అంచనాల నివేదికపై తన అభిప్రాయాలను నిర్మొగమాటంగా చెబుతున్నానని ఎవరైనావారే తమ మనస్సులో అనుకొన్నది చెప్పడం మంచిదని శ్రీమతి రాజకుమారి అన్నారట.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సమావేశం జరిగేటప్పుడు మాట్లాడుతూ, ఉపన్యాసాలు చేసేటప్పుడు సభ్యులు నిగ్రహం చూపాలని హెచ్చరించారని తెలిసింది. ఆయవ్యయ అంచనాల ప్రసక్తి ఆయన తేలేదట.

పార్టీ చర్చ మళ్ళీ గురువారంనాడు జరుగుతుంది.

## కిరొసిన్, పత్రికల కాగితంపై పన్ను

### హెచ్చింపు రద్దుచేస్తూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 21. కిరొసిన్, పత్రికల కాగితం దిగుమతులపై పన్ను రేట్లు 57, మే 16 కు పూర్వం ఎలా ఉన్నాయో, మే 16 నుంచి కూడా అలాగే ఉంటాయని, హెచ్చింపు ఉండదని కేంద్రప్రభుత్వ ఆర్థికశాఖ యిదాక ప్రకటించింది.

కిరొసిన్‌పై ఎక్సైజు సుంకంకూడా మే 16 కు పూర్వం ఎలా ఉండేదో, యిప్పుడూ అలాగే ఉంటుందని, యీ ప్రకటనలో ఆర్థికశాఖ తెలియజేసింది.

## బస్సు ప్రమాదంలో 34 గురి మృతి

### అభ్రాతంలో కూలిన ఫలితం

లక్నో, మే 21: 150 అడుగుల పైనుండి గోతిలో బస్సు పడిపోయినందున, అందులోని మొత్తం 34 గురు ప్రయాణీకులు మరణించారు.

పౌరీ ఘర్వాల్ జిల్లాలో ఖంకారా శ్రీనగర్ రోడ్డుపైన శ్రీకం శనివారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది.

చనిపోయిన 34 గురిలో 28 గురు యాత్రికులు. డ్రైవరు, ఇద్దరు క్లీనర్లు, ఒక పసిబిడ్డ, 7 గురు కార్మికులు.

ఘర్వాల్ జిల్లా మేజస్ట్రేటు యీ ప్రమాదం గురించి ప్రాథమిక విచారణ ఏర్పాటు చేశారు.

బస్సులో విపరీతమైన జనాన్ని ఎక్కించడంవల్ల యీ ప్రమాదం జరిగినట్లు తొలివార్తలవల్ల తెలిసింది.

## నగలకోసం బాలికహత్య

### విశాఖలో సంఘటన

విశాఖపట్టణం, మే 20. అచ్చాయమ్మ అనే పదిసంవత్సరాల బాలికను ఎవరో హత్యచేసి ఒంటిమీదఉన్న నగలు కాజేశారు. బాలికవాన్ని బాత్‌రూం ఇనుకతిన్నెలలో పడవేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ శేషగిరిరావు ఈ సందర్భంలో అనుమానం మీద ఇద్దరువ్యక్తులను నిర్బంధించారు. దర్యాప్తు కొనసాగుతోంది. (స్వ. వి.)

## భారత కార్యాలయ గ్రంథాలయం

### బ్రిటన్‌తో ఇంకా ఒప్పందం కుదరలేదు

న్యూఢిల్లీ, మే 21: లండన్‌లోని భారత కార్యాలయ గ్రంథాలయం విషయమై బ్రిటిష్ ప్రభుత్వంతో ఇంకా ఒప్పందం యేమీ కుదరలేదని లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు విద్యాశాఖ సహాయమంత్రి డాక్టర్ శ్రీమతి సమాధానం చెప్పారు.

ఈ విషయాన్ని అంతర్జాతీయ వ్యాయస్థానానికి నివేదిస్తారా అని శ్రీ రాధారమణ్ అడిగిన ప్రశ్నకు బ్రిటిష్ ప్రభుత్వం సమజసంగా వ్యవహరిస్తుందనే భారతప్రభుత్వం ఇంకా ఆశిస్తోందని జవాబు ఇచ్చారు.

## పాక్ ఆర్థిక పారతంత్ర్యం

### అన్నీ అమెరికా ఇస్తున్నదని ఆర్థికమంత్రి విచారణ

కరాచీ, మే 22: పాకిస్తాన్ ఆర్థికంగా అమెరికాపై మరింతగా ఆధారపడవలసివస్తున్నదని, పాకిస్తాన్ ఆర్థికమంత్రి షయ్యద్ అంజద్ ఆలీ పెషావర్‌లో పత్రికా విలేఖరులతో అన్నారు.

ఈ ఆర్థిక పారతంత్ర్యం మొదట అనుకున్న హద్దులకంటే మించిపోయిందని వీరన్నారు. ఎంత త్వరలో ఈ స్థితి నుంచి బయటపడి పాకిస్తాన్ స్వంతి కాళ్లమీద నిలబడితే అంత మంచిదని అన్నారు.

వరిదలు, ధాన్యపారతుయం మొదలయిన కారణాలవల్ల పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ భగ్నమైపోయింది. ఆహారోత్పత్తి తగ్గిపోయింది. యంత్రాలు దిగుమతి చేసుకుంటున్నందువల్ల విదేశీ ద్రవ్యం ఆర్థించివలసి రావడం లేదు.

అమెరికా ఈ యేడాది పాకిస్తాన్‌కు ఏడెనిమిది లక్షల టన్నుల గోధుమ అందచేస్తోంది. ఇదిచాలక పాలుసులక్షల టన్నులు బియ్యం జొన్నలు వగయిరా పాకిస్తాన్ దిగుమతి చేసుకుంటోంది.

సైనిక సహాయం పాంతరిక సహాయం కాకుండా పాకిస్తాన్ విదేశీద్రవ్యనిధులు నిర్మించుకోడానికి ద్రవ్యమారకం కూడ ఇస్తోంది.

పాకిస్తాన్ తన భారాన్ని పరిమితం చేసుకోడం అవసరం.

అవసరానికి తగు విధముగా కష్టం పాటుపు పెర్చి, పాకిస్తాన్ ప్రజలు పోయినదంతా కూడదీసుకోడానికి క్రమపడాలి, అని శ్రీ అంజద్ ఆలీఅన్నారు.

## జవాబు ఇవ్వలేక పాక్‌ప్రధాని మౌనం

### నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మే 22: భారతదేశంపై పాకిస్తాన్ విదేశాంగమంత్రి చేసిన ఆరోపణలకు నిరసనగా పాకిస్తాన్ ప్రధానికి తాను వ్రాసిన లేఖకు ఇంతవరకూ సమాధానం లేదనీ, ఈ లేఖకు జవాబు ఇవ్వలేకనే అయిన మౌనంగా వున్నారనీ లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సమాధానంగా చెప్పారు.

ఇలా సమాధానం తీయకపోవడం రాయబార మర్యాదలను అతిక్రమించినట్లుకాదా అని శ్రీ శర్మ అడిగారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటన వివిధమైన మర్యాదలకూ అనుగుణం కాదనీ, అది విలక్షణమైన ప్రకటన అనీ శ్రీ నెహ్రూ అన్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి చేసిన ఆరోపణలపై సాధారణంగా ప్రభుత్వంపంపే నిరసన లేఖవంటిది కాక, తాను ప్రత్యేక లేఖ పంపాననీ, దీనికి సమాధానం తీయమని పదే పదే కోరవలసిన పని లేదనీ, అతడు వాత కూడా ఇలాంటి విలక్షణమైన ప్రకటనలు చేయకపోతే బాగుండేదనీ శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు.

## మాస్కోలో యువజన మహాసభ

### ప్రతినిధులు వెళ్లవచ్చునని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మే 22: మాస్కోలో జరిగే యువజన మహాసభకు భారతదేశం ప్రతినిధులు వెళ్ళవచ్చుననీ, ఇందుకు ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం చెప్పదనీ లోక్‌సభలో ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు. అంతర్జాతీయ సమావేశాల స్వభావంపై ఈ విధానం ఆధారపడి ఉంటుందనీ, ఇతర దేశాల ఖర్చుతో ఈ దేశ ప్రజలు విదేశాలకు వెళ్ళరాదనీ, ఇతరదేశాల అతిథిగా ఉన్నా, ప్రయాణ ఖర్చులను మాత్రం వ్యక్తులే భరించాలనీ శ్రీ నెహ్రూ మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు. విదేశీమారక ద్రవ్యంవంటి చిక్కులు ఉండడంవల్ల ఇలాంటి సమావేశాలకు అత్యధికమంది వెళ్లడం సమంజసంగా ప్రభుత్వం భావించడం లేదన్నారు. మాస్కోలో జరిగే యువజనోత్సవానికి వెళ్లేందుకు కొన్ని బందల మంది దరఖాస్తులు పెట్టారనీ, కాని పైచిక్కులవల్ల 80 మందికి అవకాశం ఇస్తారనీ అన్నారు.

## ఆంధ్ర మహాభూమి అణువణువున - నిష్కళంక ప్రకాశము

శ్రీ దాశరథి

భయమను శాళరాశునిని
వ్రయ్యలుకొట్టినవా డెవండు? ఆ
శయ సమపార్శ్వనమ్మునకు
సర్వవిధమ్ములుగా ప్రజాభుజా
శ్రయమును పొందగల్గిన వి
శాలయశస్వి యెవండు? యావ దాం
ధ్ర యువజనాళికిన్ ప్రియవిధాత
ప్రకాశము సంస్తుతించెదన్.
భారత స్వాతంత్ర్యపథమందు ముందుండి
నడచిన వీరాధినాథు డితడు
పరదాస్యశృంఖలాబంధంబునడలింప
సర్వమ్ము నొడ్డిన సాహసికుడు
ఆంగ్లేయుల తుపాకుల డలిపోవగ రొమ్ము
మారొడ్డి నిలచిన వీరవరుడు
వార్ధక్యమని లేక, వయసనిలేకజీ
వితమెల్ల తెగువచూపిన ఘనుండు
తొంబదేండ్లదాక తొలివయస్సునవోలె
చురకుదనము నెంతో చూపినాడు
తెలుగు గగనసీమ దేదీప్యమానమై
వెలిగినట్టి దీపకళిక యితడు.
అతడు నీయందు కలడు నాయందు గలడు
ఆత డాంధ్ర మహాభూమి అణువణువున
నిష్కళంకప్రకాశమై నెగడినాడు
అతడు చనబోడు తెలుగుమాన్యమ్మువీడి.
అతనివద్ద నేర్వు డౌన్నత్యమునుగూర్చి
త్యాగనిరతిగూర్చి ధైర్య శౌర్య
ములనుగూర్చి నేడు తెలుగువారెల్లరు
మహాత్ము స్మరణ రామరక్ష.

(అంబరు పేటలో జరిగిన ప్రకాశం పంతొమ్మిదవ వర్ధంతి సభలో చదివినది)

## ఈ పన్నులు సామ్యవాదానికి మార్గాలు కావు

### ప్రజాసోషలిస్టు తీర్మానం

న్యూఢిల్లీ, మే 21: ఆర్థికమంత్రి ప్రతిపాదించిన పన్నులు, సామ్యవాదంవైపుకు దేశాన్ని నడిపించేవిగా లేవని, సామాన్యప్రజల కష్టాలంటే, ప్రభుత్వం ఎంత ఉదాసీనంగా వున్నది, వీటివల్ల వ్యక్తం అవుతున్నదని, ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడు తీర్మానించింది.

ఈ పన్నులవల్ల లోకప్రజ అదాయాలలో హెచ్చుతగ్గులు గాని, ఆస్తులలో అసమస్థితిగాని, తగ్గేటట్టు తప్పించడం లేదు. వీటివల్ల లోకంలో పెట్టుబడిదారీతనం తొలిగిపోయేపద్ధతి అంతకన్నా కన్పించదు అని గూడా వీరు ఈ తీర్మానంలో విశదంచేశారు.

### జీవనప్రమాణాలు తగ్గిపోతాయి

ఆర్థికమంత్రి తమ ప్రతిపాదనలలో కొన్నికొన్ని వస్తువులమీద ఎక్సైజు సుంకాలను హెచ్చించారు. ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం వారు ఈ హెచ్చింపులను తీవ్రంగా ఖండించారు. అసలు ఈ పన్నులవల్ల కార్మికుల జీవన ప్రమాణాలు, రైతుల జీవన ప్రమాణాలు, తగ్గిపోకుండేదానికా ఇంకో మేలు జరగదు అని వీరు ఇందులో విశదం చేశారు

### అస్థిపన్నులో ఒకదోషం

ఆర్థికమంత్రి ఏర్పిస్తున్న ఆస్తిపన్నును మెచ్చుకుంటూ, అందులో ఒక దోషాన్ని వీరు చూపించారు "ఈ పన్నును విధించడం భాగానే వుందిగాని, అందులోగూడా పెటుబడి దార్లపట్ల పేచుకన్పిస్తోంది. అదోషం చేత, దీన్ని పోషలిస్టుసుకం అనడానికి విల్లేనిస్థితి ఏర్పడుతోంది" అన్నారు.

### కంపెనీల ఆస్తులమీద పన్ను తక్కువ

కంపెనీల ఆస్తులమీద 1% పన్ను విధింపు విధి పర్యాప్తం లేదు. అది చాలా తక్కువగా వున్నట్లు ఈ తీర్మానంలో వీరు పేర్కొన్నారు. "జీవకంయొక్క ఆర్థికస్థితి అభివృద్ధి కొందుతూ వున్నప్పుడు, కంపెనీల (వ్యాపారసంస్థల) ఆస్తులు గూడా పెరుగుతూ వుంటాయి. అందువల్ల ఈ సంస్థల మీద గూడా కనీసం వ్యక్తుల మీద ఈ పన్నును విధిస్తున్నట్లే విధించడం మంచిది" అని సూచించారు.

### ఖర్చుల మీదపన్ను

జీవకంలో దుబారా ఖర్చులను తగ్గించడానికి, ఖర్చులమీద విధించదలచుకున్న పన్ను, ఉపయోగ పడేమాట నిజమే అయినా, ప్రభుత్వం అంతకంగం గనుక జాగ్రత్తగా పని చేయని పక్షంలో, ఈ పన్నును ఎగవేయడము అధికం అయ్యే అవకాశం వున్నదని, అందువల్ల ప్రభుత్వం ఈ పన్ను విషయమై అన్ని జాగ్రత్తలు పడటం మంచిదని వీరు ఇందులో తెలియజేశారు.

### దావుళ్లు; పెట్టుబడి

మనదేశంలో ధనాన్ని దాయడం ఎక్కువ అని, అది పెట్టుబడి రూపంలో ముందుకు రావడం తక్కువ అని, ఈ అంతరాన్ని తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని వీరు ఒక సూచన చేశారు. "దాచిన ధనం వల్ల దేశానికి, జాతికి, ఏమీ మేలు జరగదు. అందువల్ల ఆ దాచుడు ధనం సరిగా వినియోగపడేటట్లు ప్రభుత్వం చూడాలి. పెలకు వెయ్యిరూపాయలకు మించిన ఆదాయాలు వున్న సందర్భాలలో, ఆ ధనాన్ని రక్షించి, పెట్టుబడికి ఎక్కడ పద్ధతిని ప్రభుత్వం నిర్వర్తించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని వీరు ఒక సూచన చేశారు. "దాచిన ధనం వల్ల దేశానికి, జాతికి, ఏమీ మేలు జరగదు. అందువల్ల ఆ దాచుడు ధనం సరిగా వినియోగపడేటట్లు ప్రభుత్వం చూడాలి. పెలకు వెయ్యిరూపాయలకు మించిన ఆదాయాలు వున్న సందర్భాలలో, ఆ ధనాన్ని రక్షించి, పెట్టుబడికి ఎక్కడ పద్ధతిని ప్రభుత్వం నిర్వర్తించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని వీరు ఒక సూచన చేశారు.

### ప్రజాలిక లక్ష్యాలకు తగినట్టు లేవు

కాలుడిపన్ను విధింపు పరిమితి మొత్తాన్ని తగ్గించడం, మూడవ తరగతి ప్రయాణీకుల మీద పన్నును విధించడం, డివిడెండ్ల మీద పన్నును తగ్గించడం, అధిసుంకం తగింపు, మొదలైనవన్నీ, అభివృద్ధి నిరోధకంగా వున్నాయని, ఇందులో ఒక్కటీగూడా, పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా లేదని ఈ కార్యవర్గంవారు భావిస్తున్నారు.

### సంస్థానాధీశులను వదలడం తప్పు

సంస్థానాధీశులకు ఈ పన్ను లేమీ లేకుండా మానేసడ్డితిని ప్రజాసోషలిస్టులు తీవ్రంగా ఖండించారు. జీవకంలో పారమ్యవాద సమాజాన్ని స్థాపిద్దామనుకుంటూ, ఈపనిని ఇట్లాచెయ్యడం భావ్యంకాదని వారి ఆస్తులమీద, పెటుబళ్లమీదా, మామూలుగా అందరి మీద విధిస్తున్నట్లే పన్నులను విధించాలని సూచించారు. "వీరికి ధనాలను (ప్రైవీపర్సులు) ఇవ్వడంమానాలి; లేదా వాటిమీదగూడా పన్నులు విధించాలి" అన్నారు.

### వ్యవసాయకార్యక్రమాలు

రెండో ప్రణాళికలో వ్యవసాయ కార్యక్రమాలకు ఇప్పటికన్నా అధిక ధనాన్ని కేటాయించవలసి వున్నదని గూడా వీరు భావిస్తున్నారు. రెండో ప్రణాళికలో వున్న కార్యక్రమాలను వాటిని తగ్గించరాదని, పని కి మాలిన కార్యక్రమాలమీద పెట్టుబట్లు పెట్టడం మానుకొని, ప్రాజెక్టుల నిర్మాణంలో దుబారాఖర్చులను తగ్గించుకొని డబ్బును పొదుపు చేసుకోవాలని వీరు ఈ తీర్మానంలో పేర్కొన్నారు. పారిశ్రామికమైన అభివృద్ధిని, వ్యవసాయకమైన అభివృద్ధిని ఒకే స్థాయిలో నిల్పి పని సాగించవలసి వుంటుందని వీరు ఇంకో తీర్మానంలో పేర్కొన్నారు.

## గారబందలో అగ్నిప్రమాదానికి నలుగురు వృద్ధుల ఆహుతి

### దాదాపు 500 పూరిళ్ల దగ్ధం: 40 వేల రూపాయల నష్టం

పలాసా, మే 20: ఇక్కడికి సమీపంగా ఉన్న గారబంద గ్రామంలో నిన్న ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో నలుగురు వృద్ధులు మంటలకు గురిఅయి ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తున్నది.

గ్రామంలో దాదాపు 500 పూరిళ్లు పరశురామప్రీతి అయినవి. దాదాపు 40 వేల రూపాయల నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

కొందరు పిల్లలకు మంటలు తగిలితీవ్రమైన బొబ్బలు లేచాయనీ కొన్ని పశువులు తగలబడి పోయినవని కూడా తెలుస్తున్నది.

## పరీక్షల పద్ధతిలో సంస్కరణలు

### ప్రభుత్వాలోచన

న్యూఢిల్లీ, మే 21: విద్యాలయాల్లో పరీక్షల పద్ధతిని కూడా చేపడుతుకు, ఆ పద్ధతి సంస్కరణలను ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విద్యాశాఖలో సహాయమంత్రి డా॥ శ్రీమతి ఇవాళ లోక్‌సభలో చెప్పారు.

ప్రభుత్వ ఆలోచనలో ఉన్న సంస్కరణలలో కొన్ని: తిరగతులలో విద్యార్థుల తెలివి తేటలను అంచనా వేయడం; సంవత్సరంపొడుగునా జరిపే పరీక్షల మార్కులనుబట్టి విద్యార్థుల తెలివిని నిర్ణయించేపద్ధతుల ఏర్పాటు! విషయపరిజ్ఞానం తెలుసుకో పరీక్షలు,

ఈ సంస్కరణలు ఎప్పుడు అమలు జరిపేది చెప్పలేదని, అదంతా రాష్ట్ర ప్రభుత్వాల ధోరణిబట్టి ఉంటుందని డా॥ శ్రీ మతి తెలియజేశారు.

## పంజాబ్‌లో భాషా వివాదం

### ప్రధాని జోక్యానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 21. పంజాబు ప్రభుత్వం అనుసరిస్తున్న భాషా విధానంపై వివాదం రేగుతున్నదని, పరిస్థితి విషమించకుండా చేసేందుకు ప్రధానమంత్రి కల్పించుకోవాలని, లోక్‌సభ సభ్యులు 8 మంది సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

భాషా సమస్యఎడ, వాస్తవికము, ఆచరణసాధ్యమూ అయిన మార్గాన్ని అనుసరించమని ఎంతచెప్పినా రాష్ట్ర ప్రభుత్వం వినలేదని, రాష్ట్రంలో హిందీకి అర్హమైన స్థానం లభింపచేసేందుకు ఆర్య సమాజ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ప్రారంభిస్తుందని వీరు తెలియజేశారు.

ఆర్యసమాజ్ ఉద్యమం మే 30 వ ప్రారంభమౌతుంది.

ప్రజల ఆసంతృప్తిపాటింపక, ఆందోళన పెరగనిస్తే పరిహద్దు రాష్ట్రంలో క్లిష్టపరిస్థితి ఏర్పడుతుందని, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండరాదని వీరు కోరారు.

## ప్రభుత్వ కాగితపు మిల్లు కార్మికుల సమ్మె నిర్ణయం

రాజమండ్రి, మే 20: ప్రభుత్వ కాగితపు మిల్లు కార్మికులు వచ్చేనెల 24 నుంచి సమ్మెజరిపే సంకల్పం కలిగి వున్నట్లు మిల్లు నిర్వాహకులకు తెలియజేశారు.

ప్రభుత్వ పరిశ్రమల ప్రకారం ఇవ్వవలసివున్న అదనపు కరువుభత్యం 6 నెలలకాలం పోవను కంటనే ఇవ్వాలని, తమ ఉద్యోగాలను భద్రపరచి క్రమబద్ధంచేసి ప్రభుత్వ సిబ్బందిగా పరిగణించాలని వీరు కోరుతున్నారు. కొన్ని ఇతర కైంకర్యాలు కూడా కోరుతున్నారు.

## కోలవెన్ను దేవాలయ పునరుద్ధరణ

కోలవెన్ను, మే 23: ఇక్కడి శ్రీ సీతారామస్వామి దేవాలయ పునరుద్ధరణ పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 24 వ తేదీనుంచి జూన్ 2 వ తేదీవరకు జరుగుతుంది. ఈ సందర్భంలో ప్రముఖులచే ఉపన్యాసాలు, హరికథా కాలక్షేపము, పాలకి చేరీలు భజనలు ఏర్పాటు చేసినట్లు దేవాలయపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎలమంచిలి బసవయ్య తెలియపరచుతున్నారు.

## వెనుకపడిన జాతుల కార్యకర్తల సమావేశం

చీరాల మే 21: వెనుకపడిన జాతుల వారు తమ అభివృద్ధికి పాటుపడుతున్న ఉద్యమాన్ని పురస్కరించి పరిశీలించి ఒక కార్యక్రమం రూపొందించే నిమిత్తం గుంటూరు జిల్లాలోని వెనుకపడినజాతుల కార్యకర్తల సమావేశం ఈ నెల 26 వ తేదిని తెనాలిలో ఏర్పాటు చేసినట్లు సమావేశకర్త శ్రీ చేమకూరపు వెంకటేశ్వర్లు తెలియపరచుతున్నారు.

## దక్షిణ రైల్వే

25-5-57 నుండి రైలు ప్రయాణములలో ఈ దిగువ మార్పులు జరుగును.

(1) నం. 1154 కాట్పాడి-గూడూరు పాసింజరు గం॥ 4-45 లకు బదులు గం॥ 5-5 లకు, కాట్పాడిలో బయలుదేరును.

(2) నం. 1159 రేణిగుంట-కాట్పాడి పాసింజరు గం॥ 4-5 లకు బదులు రేణిగుంటలో గం॥ 4-00 లకు బయలుదేరి గం॥ 9-45 లకు కాట్పాడి చేరును.

(3) నం. 1162 తిరుపతి - రేణిగుంట పాసింజరు 1-45 లకు బదులు 1-42 లకు తిరుపతిలో బయలుదేరి, రేణిగుంట 2-8 లకు చేరును.

(4) నం. 1145 పాకాల - ధర్మవరం పాసింజరు 6-20 లకు బదులు 7-45 కు పాకాలలో బయలుదేరి 20-30 లకు (రాత్రి 8-30) ధర్మవరం చేరును.

(5) నం. 1055 హిందూపూర్-అనంతపూర్ మిక్సెడు 15-15 లకు (పా॥ 8-15) బదులు 16-15 లకు (పా॥ 4-15) హిందూపూర్‌లో బయలుదేరి 22-50 లకు (రాత్రి 10-50) అనంతపురం చేరును. మార్పు స్టేషనులలోని టైము మార్పులు స్టేషనుమాస్టరులు నడిగి తెలిసికొనవచ్చును.

చీఫ్ ఆపరేటింగు
సూపరింటెండెంటు.

## మహావీరుడు ప్రకాశం

(1 వ పుట తరువాయి)

గొప్ప దేశభక్తుడిదేశం కోల్పోయింది." అని ఆచార్య కె. టి. కృష్ణాలనీ అన్నారు ప్రకటనలో ఇంకా ఇట్లా ఉన్నది. "వారుఆయనప్రియమిత్రులూ ఆయనమృతి వ్యక్తిగతంగా వారికుచాలా నష్టం. విశ్రాంతిఅనేదేమీ లేకుండా, జీవితకాలమంతా

# ఛార్జీలు పెంచేకన్నా ఖర్చులు తగ్గింపు మేలు

## రైల్వే ఆయవ్యయ అంచనాలపై లోక్‌సభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మే 21: రైలు టిక్కెట్ల ధర, సరకులపై అదనపు ఛార్జి పెంచేకన్నా, ఖర్చులు పొదుపుచేసుకొని, ప్రభుత్వం అదనపు ఆదాయం సేకరించుకొని ఉండవలసింది" అని, లోక్‌సభలో యివాళ రైల్వే ఆయవ్యయ అంచనాలపై చర్చలో అన్నిపక్షాల సభ్యులు అన్నారు.

రైల్వే ప్రయాణపు ఛార్జీలు పెంచి పడి ఆర్థికమంత్రి అయినా, చర్చ సందర్భంలో సభ్యులు ఈ ప్రసక్తి తెచ్చి విమర్శించారు. ఆర్థికమంత్రి, రైల్వే మంత్రిని సంప్రదించే యీ పని చేశారన్న సంగతి ఉపప్రధాని దృష్టికి నేరుగా ప్రయాణపు ఛార్జీల పెంపకంపై కూడ సభ్యులు కూట్లాడడానికి ఆయన అనుమతించారు.

కమ్యూనిస్టు వాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, కాంగ్రెసు సభ్యులు స్వామి రామానంద తీర్థ, శ్రీ సింహాచల సింగ్ కూట్లాడుతూ, ప్రయాణాల రద్దీ భాగా ఉండి, మామూలు బోగ్గు ఇంజన్లు నిర్వహించలేని కొండ్రోట్ల తప్ప, మిగతా ప్రాంతాలలో, రైళ్లను విద్యుచ్ఛక్తితో నడిపే పథకాలను వాయిదా వేయాలని సూచించారు. ఖర్చు తగ్గించుకోడానికి యిది అవసరమని అన్నారు.

బొగ్గు తవ్వితర ఇంధనాలు, పొమ్మగి మరయిరా వాడకంలో, బోలెడంతగా దుబారా ఖర్చు జరుగుతున్నదని శ్రీ కాశీర్ బహాదూర్ విమర్శించారు.

### మహబూబ్ నగర్ రైలు ప్రమాదం

మహబూబ్ నగరం రైలు ప్రమాద విచారణ సంఘ నిర్ణయాలను ప్రభుత్వం నిరాకరించినందుకు, స్వామి రామానందతీర్థ గట్టిగా విమర్శించారు. 'ప్రభుత్వ నైఖరివల్ల, ప్రజల విశ్వాసం చలించింది' అన్నారు. డిపార్టుమెంటు ద్వారా విచారణ జరపడానికి ప్రతిపక్షం ఒప్పుకోలేదు గనుక, న్యాయమూరిచే విచారణ జరిపించడానికి ప్రభుత్వం అంగీకరించింది. మహబూబ్ నగరం ప్రమాదానికి రైల్వే అధికారులే బాధ్యులని, యీ న్యాయ విచారణ సంఘం తీర్పు యిస్తే, ఆ తీర్పును ప్రభుత్వము గౌరవించి పదవి వదిలింది. ఇందువల్ల ప్రజలలో చాలా అసహ్యం కలిగింది" అని స్వామీజీ స్పష్టం చేశారు.

### రైల్వే కార్మికులపై కక్ష

ఏకోన్ని రాజకీయ భావాలు కలిగి ఉన్నందుకు, కార్మిక సంఘాల వ్యవహారాల్లో పాల్గొన్నందుకు రైల్వే కార్మికులపై ప్రభుత్వం కక్షగట్టి చర్య తీసుకొంటున్నదని, ప్రధాన ప్రతిపక్షాలన్నీ ఆరోపణ చేశాయి.

### మరో వేతన సంఘం

రైల్వే ఆయ వ్యయ అంచనాలపై మూడు రోజులపాటు జరిగే చర్చను, యివాళ కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ప్రారంభించారు. రైల్వే సిబ్బంది జీతాలను సవరించేందుకు, మరో వేతన నిర్ణయ సంఘాన్ని నియమించాలని, ఈయన కోరారు. రైల్వే కార్మిక సంఘాలపట్ల ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలంటూ, "ఆవిధిని అనేది మామూలుగా పెట్టబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఉంటుంది. ఈ అవినీతి నిర్మూలనకు, సంఘంలోని యీ మూతివేళ కిని కార్మికులకు ఉపయోగించుకోవాలి" అని శ్రీ డాంగే సూచించారు.

శ్రీ త్రిదీబ్ చౌదరి (ఆర్. ఎస్. పి. బెంగాల్) కార్మిక సంఘాల వ్యవహారాల్లో పాల్గొంటున్న రైల్వే కార్మికులను రైల్వే అధికారులు కక్షతో తీసేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు వ్యతిరేకమైన పాత విధానాలనే యింకా అధికారులు అనుసరిస్తున్నారని, నిర్వహణ పామర్థ్యం పడిపోవడానికి యిదే కారణమని శ్రీ చౌదరి అన్నారు.

### రద్దీ విషయం చూడాలి

స్టేషన్లను సవినపద్ధతులలో నిర్మించేకన్నా, రైల్వే ఉద్యోగులకు ఇళ్ళు కట్టించేకన్నా, రైళ్లలో ప్రయాణీకుల రద్దీ తగ్గించడం గురించి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహించాలని, రైల్వే అధికారులకు ప్రత్యేకంగా రైలుపెట్టెలను కేటాయించే పద్ధతి స్వస్తి చెప్పాలని, శ్రీ సింహాచల సింగ్ (ఉత్తర ప్రదేశ్. కాం) అన్నారు.

శ్రీ అజిత్ సింగ్ (కాం. పంజాబ్) రైల్వే సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయాన్ని అలహాబాదునుంచి న్యూఢిల్లీకి మార్చాలని సూచించారు.

శ్రీ డి. సి. శర్మ (కాం. పంజాబ్) రైల్వే పాలకమండలి వ్యవహార ధోరణిని విమర్శించారు. రైల్వే పరిపాలనను పూర్తిగా ఖర్చు చేసే పవినం చేయాలని అన్నారు. 30 మైళ్ళలోపు ప్రయాణాలపై ఛార్జీలు పెంచవద్దని కోరారు.

శ్రీ ఖడిలికర్ (స్వ) రైల్వేలో తక్కువ తరగతి సిబ్బందికి జీతాలు పెంచి, ఉద్యోగ పరిస్థితులు బాగు చేయాలని అన్నారు.

శ్రీ మూల్చంద్ దూబే (కాం. ఉత్తర ప్రదేశ్) మొదటి 30 మైళ్ళ ప్రయాణంపైన ఛార్జీలు ఎక్కువ చేయరాదని కోరారు.

శ్రీ కె. ఆర్. పరమేశ్వరన్ (కాం. మద్రాసు) నాలా విరూప ప్రయాణాలను వదలివేసి ఒక్క రైలుప్రయాణాలపైనే ఆర్థికమంత్రి పన్ను వేశారని విమర్శించారు.

### రోడ్డు రైలు రవాణాల మధ్య సమన్వయం

శ్రీ పి.వి.జి. రాజు (సోషలిస్టు-ఆంధ్ర) రైలు రోడ్డు రవాణాల మధ్య సమన్వయం ఉండాలని, నాలా రవాణాలను కూడా, ఎక్కువ పద్ధతు రవాణాచేసి, రైల్వే పథకాలకు అవసరమైన ఆదాయాన్ని సంపాదించుకోవలిగేట్లుగా, పునర్వ్యవస్థీకరించాలని కోరారు. దేశ క్షేమం దృష్ట్యా ఏ కార్మికుడైనా, కారణాలు చెప్పకుండా బర్తరఫ్ చేయవచ్చునే రాజ్యాంగంలోని నిబంధనను అమలుజరపవద్దని, యీ నిబంధనను తరచు, కార్మికులకు నష్టదాయకంగా నే ప్రయోగించడం జరుగుతున్నదని శ్రీ రాజు అన్నారు.

శ్రీ ఎస్. ఆర్. ఎం. స్వామి (కాం. తుద్రాసు) మహబూబ్ నగర్ రైలు ప్రమాద విచారణ సంఘ తీర్పును ఆమోదించి, ప్రభుత్వం అమలు జరపాలన్నారు.

శ్రీ ఎ. ఇ. టి. బారో, రైల్వే పాఠశాలలను బాగుచేసి, ఆ పాఠశాలల ఉపాధ్యాయుల జీతాలను నిర్ణయించే పథకం ఒకటి అవసరమని సూచించారు.

శ్రీ రామకృష్ణన్ (కాం-పంజాబ్) రైలు ప్రయాణాలపైనా, సరకుల రవాణాపైన ఛార్జీలు పెంచడం బాగానే ఉందని, టిక్కెట్ లేని ప్రయాణీకులను ఎక్కువ మొత్తంతో పట్టుకోవాలని, అన్నారు.

శ్రీ ఆర్. ఎల్. జాంట్లే, సరకుల రవాణా విభాగాలలో అవినీతి నిర్మూలన చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీ కె. ఆర్. ఆచారి (కాం- మైసూరు) తన నియోజకవర్గం ప్రజలలో చాలామంది ఇంతిమటుకు రైలుబండిని చూచి ఎరుగరని, కాబట్టి రైల్వేమంత్రి కొంచెం శ్రద్ధ చూపాలని కోరారు.

శ్రీ పి.సి. బారువా (కాం-అస్సాం) ఛార్జీలు పెంచడం లో కొంచెం జాగ్రత్త చూపాలన్నారు. ఇంజన్లను, వాగన్లను, రైలుపెట్టెలను సరిగా వినియోగించుకోవాలని హెచ్చరించారు.

ఫిరోజ్ గాంధి ప్రసంగిస్తూండగా సభ వాయిదాపడింది.

# సమాజ వికాస కార్యక్రమాలు

## పేదదేశాలన్నిటా వ్యాపింప చెయ్యాలి

### భారత తీర్మానానికి సమితి సంఘ ఆమోదం

న్యూయార్కు, మే 20. సమాజ వికాస ఉద్యమాన్ని పేదదేశాలన్నింటిలోనూ ఆర్థిక సామాజికాభివృద్ధి కోసం వ్యాపింపచేయాలని సూచిస్తూ, సమితి సామాజిక సంఘంలో భారతి ప్రతినిధి డా॥ సుబ్బారావయ్యార్ ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవమోదం పొందింది.

ఈ తీర్మానాన్ని ఈజిప్టు, హాలండ్, గ్రీస్ బలపరిచాయి.

సమాజ వికాస కార్యక్రమములను గురించి సమితి సంఘ కార్యదర్శి నివేదికలో ఉటంకించిన విశేషాలను అన్ని రాజ్యాలు దృష్టికి తీసుకురావాలని కూడా భారతి తీర్మానంలో ఉంది.

## సూయజ్‌పై చర్చ వాయిదా

### ఫ్రెంచి ప్రభుత్వ వాదానికి ఆస్ట్రేలియా మద్దతు

న్యూయార్కు, మే 21: సూయజ్ సమస్యపై భద్రతామండలి ఏ నిర్ణయం చెయ్యకుండా, చర్చకూడా పూర్తిగా ముగించకుండా, తేదీ నిర్ణయం లేకుండా సమావేశం వాయిదా వేసుకుంది.

నిన్న ఇవాళ జర్గు సందర్భంలో బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్, ఆస్ట్రేలియా ప్రతినిధి డా॥ జోసాల్ట్ వాకర్, ఫ్రెంచి విదేశాంగ మంత్రి వాదాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు.

ఫిలిప్పైన్స్ ప్రతినిధి జనరల్ కాస్టోస్ రోములో తాత్కాలికపు ఏర్పాటుగా ఈజిప్టు నిర్వహణను అప్పగించి చూడాలని సూచించారు.

ఏప్రిల్ 24 న తేదీన ఈజిప్టు చేసిన ప్రకటనను శాశ్వత ఒప్పందంగా కూడ నగా కూర్చపైనా పరిగణించరాదని డా॥ వాకర్ అన్నారు.

ఈజిప్టు చేసిన ప్రకటనకు భద్రతా మండలి తృప్తిచెంద కూడదన్నారు.

కొలంబ నిధియోగదార్లతో రాయబారాలకు ఈజిప్టును ఒప్పించాలనే సూచనను శ్రీ వాకర్ బలపరిచారు.

సూయజ్ కాలువ కంపెనీని అక్రమంగా జాతీయం చేసినప్పటి పరిస్థితిని ఈజిప్టు మార్చలేదన్నారు.

తరువాత భద్రతా మండలి సమావేశాన్ని అధ్యక్షులైన అమెరికన్ ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి తేదీ నిర్ణయం లేకుండా వాయిదా వేశారు.

## రైలుక్రింద పడి యువకుని ఆత్మహత్య

### కొవ్వూరువద్ద సంఘటన

కొవ్వూరు, మే 19: ఈనెల 17 వ తేదీ రెల్లవారుఝామున రాజమండ్రి నుంచివస్తున్న రైలుక్రింద పడి 30 సంవత్సరాల యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.

తనిఖీయినయువకుడెవరో ఎవ్వరూ గుర్తించలేక పోయ్యారు. అతనిదగ్గర లభించినచేతిసంచిలో "డి. ప్రభాకర్" అనేపేరుతో ఒక రైలు గ్రంథం దొరికింది. పోలీసులు శవపంచాయతీ జరిపి ఆత్మహత్య అని నిర్ణయించారు. (స్వ. వి.)

# రక్షణలో 258 కోట్ల డాలర్లను తగ్గించాలి

## అమెరికన్ కాంగ్రెస్‌కు సూచన

వాషింగ్టన్, మే 21: వచ్చే జూలైతో ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో రక్షణ వ్యయాన్ని 258 కోట్ల డాలర్లకు పైగా తగ్గించాలని అమెరికా ప్రజాప్రతినిధి సభ ఖర్చు అంచనాల సంఘం సూచించింది. ఈ ఖర్చులు 3612 కోట్లకు పైగా డాలర్లను మించాయింపవలసిందని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కోరారు.

స్వేచ్ఛా రాజ్యాలను గురాక్రమించవచ్చునే భయం నేడు కొంతవరకు తగ్గిందనీ, దీనికి ఈవిషయమై అధికసంఖ్యాపత్తి కూడ దనీ ఈ సంఘం పేర్కొంది. కొన్ని నిధులనుండి మరి కొన్ని మొత్తాలను ఖర్చుచేయడానికి సైనిక, నౌకాదళ శాఖలకు అధికారం ఉన్నందువల్ల, రక్షణఖర్చులో నిజమైన తగ్గుదల 129 కోట్లు మాత్రమేనని కాంగ్రెస్ వర్గాలలో భావిస్తున్నారు.

## 386 కోట్ల డాలర్ల విదేశ సహాయం

### ఆమోదించాలని కాంగ్రెస్‌కు ఐక్ విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 21: వచ్చే సంవత్సరానికి 886 కోట్ల డాలర్లకు పైగా ఏర్పాటు చేసిన విదేశ సహాయాన్ని ఆమోదించవలసిందిగా కాంగ్రెస్‌కు ఐసెన్‌హోవర్ విజ్ఞప్తి చేశారు. ఈ సహాయానికి వ్యయం చేసే ప్రతి డాలరూ అమెరికా భద్రతకే కారణం అవుతుందనీ, పైగా ఈ సహాయం చేయకపోతే స్వేచ్ఛాదేశాలు కమ్యూనిస్టు లేదా నియంతృత్వ విధానాల వలలోపడిపోవచ్చునని అన్నారు. ఈ సహాయం పొందిన దేశాలు అమెరికాకు సైనికపరమైన, నౌకాదళ, వైమానిక స్థావరాల ఏర్పాటుకు అవకాశం ఇస్తున్నాయి. ఈ సహాయం పూర్తిగా పరస్పర సహాయమేనట. ఈ సహాయానికి ఆర్థిక సహాయంతో సంబంధం లేదన్నారు. ఆర్థిక సహాయాన్ని విరాళాల ద్వారా గాక ఋణాల ద్వారా ఈయాలనీ, ఈ విషయమై కాంగ్రెస్ అనుమతి పొందవలసరం లేకుండా ఏర్పాటు చేయాలనీ ఆయన సూచించారు.

ప్రపంచ బ్యాంకువంటి సంస్థలతో సహకరించి, పనిచేసేందుకు వీలుగా అభివృద్ధి ఋణనిధిని ఏర్పాటు చేయడానికి అంగీకరించమన్నారు. ప్రస్తుతం కావలసిన ఈ విదేశ సహాయం క్రిందటి జనవరిలో రూపొందించిన బడ్జెట్ అంచనాలకు 53½ కోట్ల డాలర్లు తక్కువే అన్నారు.

మూర్కాపురం, మే 18: ఇక్కడ డిప్టీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీ ఆర్. పట్టాభిరామయ్యను మడకశిరకు బదిలీ చేసి, ఆస్థానంలో శ్రీ కృష్ణ మోహనరావును నియమించారు. (స్వ. వి.)

# బాగ్దాద్ రాజ్యాలకు సాంకేతిక సహాయం

## కరాచీ సభ నిర్ణయాలు

కరాచీ, మే 21: బాగ్దాదు సంధి రాజ్యాలకు సాంకేతిక సహాయము అందులోని వివిధ రాజ్యాలలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణము, సమష్టి అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనము, మొదలైన, అన్ని పనులకు, కరాచీలో జరిగిన బాగ్దాద్ సంధిరాజ్యాల ఆర్థికసంఘం నిర్ణయాలతో పునాదులు పడ్డాయని, ఆ సంఘం సమావేశం అనంతరం వెలువడిన అధికారిక ప్రకటన తెలియజేస్తున్నది.

ఈ సంఘం సమావేశం నేటితో పూర్తి అయింది. దీనితో ఒక ఘట్టం ముగిసి, ఈ రాజ్యాలలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కార్యక్రమం రెండోఘట్టంలో పడిందని ఈ ప్రకటనలో వుంది.

### తంతి సౌకర్యాలు

బాగ్దాద్ సంధి రాజ్యాల మధ్య తంతి సౌకర్యాలను, రోడ్డు సౌకర్యాలను పెంపొందించి, ఈ అన్ని రాజ్యాల ఆర్థికతలను పరస్పరం సమన్వయం చెయ్యడానికి కృషి జరుగుతుందని గూడా ఈ ప్రకటన చెబుతున్నది.

### కరాచీ - బస్రా రోడ్డు

ఈ కార్యక్రమాలను గురించి తగు పరిశీలన చెయ్యడానికిగాను, తగు సాంకేతిక సహాయాన్ని ఆర్థించడానికి ప్రధాన కార్యదర్శికి అధికారం ఇచ్చారు. (1) కరాచీ నుంచి బస్రా కాకా, పహ్లాబాద్, చిందర్ అబ్బాస్ ల మీదుగా రోడ్డు నిర్మాణం (2) జహిదాన్ నుంచి ఒక రైలు రోడ్డును మొదలుపెట్టి ఇరాన్‌లో ఎక్కడో తగిలేటట్టు, దాన్ని రైలు మార్గంతో కలపడం.

### బాగ్దాద్ రాజ్యాలను కలుపుతూ రోడ్లు

బాగ్దాద్ రాజ్యాలమధ్య తంతి సౌకర్యాల అభివృద్ధికి, టర్కీని ఇరాన్‌ను, టర్కీని, ఇరాన్‌ను, పాకిస్తాన్‌ను ఇరాన్‌ను కలుపుతూ, కంకర రోడ్లు, రైలు రోడ్లు వేసే కార్యక్రమానికి, ఈ సంఘం ప్రాముఖ్యం ఇస్తున్నది.

### బాగ్దాద్‌లో అణుశక్తి పరిశోధనలు

లోగే అమెరికావారు బాగ్దాదులో అణుశక్తి పరిశోధనాగారాన్ని నెలకొల్పుతున్నారు. అక్కడ విస్తృత పరిశోధనలు సాగించడానికి, బాగ్దాద్ రాజ్యాలలోని ఒక 30 మంది విద్యార్థులకు శిక్షణసౌకర్యాలను కల్పించడానికిగూడా వీరు నిశ్చయించారు.

# బాగ్దాద్ దేశాలతో అమెరికా ఒప్పందాలు

## ఐక్ సూత్రంక్రింద

కరాచీ, మే 21: ఐసెన్‌హోవర్ సూత్రాన్ని పురస్కరించుకొని అమెరికా నేడు, పాకిస్తాన్, టర్కీ, ఇరాన్‌లతో ఒక 8 విడి విడి ఒప్పందాలమీద సంతకాలు చేసింది.

ఇరాక్‌తో గూడా ఇటువంటిఒప్పందాలే త్వరలో కుదరవచ్చునని, బాగ్దాద్ నుంచి ఇరాక్ ప్రతినిధులకు ఆ సంతకాలు చేసేందుకు తగిన అధికార పత్రాలు రావందువల్ల ఆపని పూర్తి కాలేదు.

ఈ సూత్రాన్ని అనుసరించి అమెరికా ఈ రాజ్యాలకు ఇచ్చే సహాయం 12570000 డాలర్లు.

## మలయా రాజ్యాంగ చర్చల సమాప్తి

### అన్ని అంశాలపైఒప్పందం అధికార ప్రకటన

లండన్, మే 21: మలయా సమాఖ్య స్వతంత్ర రాజ్యాంగ స్వరూపం విషయమై మలయా బ్రిటిష్ ప్రతినిధుల చర్చలు ఇవాళ ముగిశాయి.

అన్ని అంశాలపైనా ఒప్పందం కుదిరిందని సమాలోచనల అనంతరం అధికార ప్రకటన వెలువడింది.

మలయాకు 1957 ఆగస్టు 31 న స్వాతంత్ర్యం ఇచ్చే విషయంలో ఇది పరస్పర ఒప్పందం కుదిరింది. అయితే మలయా రాజ్యాంగ స్వరూపం గురించి ఇప్పుడు నిర్ణయాలు కుదిరాయి.

రాజ్యాంగస్వరూపానికి సంబంధించి కుదిరిన ఒప్పందం వివరాలు మాత్రం ఇంకా ప్రకటితం కాలేదు. త్వరలో బ్రిటిష్ ప్రభుత్వం ఈ వివరాలను అధికారపత్రంలో తెలియపరుస్తుంది.

# ఫ్రెంచి మంత్రివర్గ పతనం

## 15 నెలల దీర్ఘకాలం పాలించిన ప్రభుత్వం!

పారిస్, మే 21: ఫ్రెంచిపార్లమెంటులో విశ్వాస తీర్మానం ఓడిపోయి నందువల్ల మోలే మంత్రివర్గం నిన్న రాజీనామా ఇచ్చింది.

శ్రీ గైమోలే ప్రధానమంత్రిగా ఈ పోవలిసు మంత్రివర్గం 15 నూనెల 20 రోజుల అధికారంలో వుంది.

రెండో ప్రపంచయుద్ధం తరవాత ఈ నాటివరకూ ఇంత దీర్ఘకాలం ఫ్రాన్సులో ఏమంత్రివర్గం అధికారంలో నిలవలేదు.

పన్నులు పెంచేవిషయంలో ప్రభుత్వ ప్రతిపాదనలకు పార్లమెంటులో వచ్చిన ప్రతిఘటన వల్ల, ప్రధాని తమ మంత్రివర్గంలో విశ్వాసం ఉన్నదో లేదో తెలుసుకోడానికి విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానం నిన్న వీగిపోయింది.

రాజకీయ వాయువులలో సంప్రదించే తీరులోగా, అధ్యక్షుడు శ్రీ కోటే మంత్రివర్గం రాజీనామాను యింకా ఆంగీకరించక నిలిపి ఉంచారు.

ఫ్రెంచి ప్రజలు ఈ పతనాన్ని ఆశ్చర్యపడకుండా ఆమోదించారు. ఈ పతనం ఫ్రెంచి రాజకీయ పరిస్థితిలో ఎటువంటి మార్పు తీసుకువస్తుందని ఈ కరపత్రంలో తెలియజేశారు.

## ఐక్ పర్యటనకు ఇజ్రేల్ సుముఖభావం

వాషింగ్టన్, మే 21: పశ్చిమాసియాలో శాంతి, స్వాతంత్ర్యాలు, ఆర్థిక బలాలను కాపాడడానికి అమెరికా తలపెట్టిన చర్యలకు ఇజ్రేల్ పూర్తి ప్రకటించింది. ఈ సందర్భంలో అమెరికాతో పూర్తిగా సహకరించ గలనని వాగ్దానమిచ్చింది.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేకదూత శ్రీ రిచర్డ్స్ పశ్చిమాసియా పర్యటనలో ఇజ్రేల్ కూడా దర్శించారు.

## సైప్రస్ విడిచి వెళ్లకపోతే యుద్ధం

నికోషియా, మే 21: సైప్రస్ లోని గ్రీక్ ఉద్యమకారులు, "మకారియోస్‌తో రాయబారాలయినా ప్రారంభించండి లేదా, పర్యవసాన కరమయిన యుద్ధానికి సిద్ధంగా ఉండండి" అని బ్రిటిషు పరిపాలకులను హెచ్చరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు.

"మీమంచుపాగ కేశానికి మిమ్మల్ని క్షేమంగా వెళ్ళిపోనిస్తాం" అని బ్రిటిషు వారికి వాగ్దానమిచ్చారు.

హెచ్చరిక వినని పక్షంలో అనుకోవంత తీవ్ర ప్రతిఘటన పొసుతుందని ఈ కరపత్రంలో తెలియజేశారు.


## కృష్ణాపుష్కరం పారిశ్రామిక, సాంస్కృతిక వ్యావసాయిక ప్రదర్శనం విజయవాడ.

★

లక్షలాది యాత్రికులను ఆకర్షించి వ్యాపారమునకు విశేష అవకాశమును కలిగించు రాబోవు కృష్ణా పుష్కరసందర్భమున, కృష్ణా పుష్కరం పారిశ్రామిక సాంస్కృతిక వ్యావసాయిక ప్రదర్శనమును కర్తలులోరకు ప్రదర్శనస్థలమున మూడురకముల విక్రయశాల లేర్పరిచియున్నారు. జూన్ 2 వ వారమున ప్రదర్శన ప్రారంభము. సంగీతనృత్యములు, బాలక్రీడావినోదములు, శస్త్రప్రత్యక్షలు పోటీలు, అందాలరాణి పోటీలు, పర్యటన మొదలగు వినోదము లుండును. విక్రయశాలల రుసుము

స్పెషల్ రూ. 500/ 'A' తరగతి రూ. 150/
'B' తరగతి రూ. 100/

★

వివరములకు:

అర్గనైజర్లు:
కృష్ణాపుష్కరం ఎగ్జిబిషన్,
17/86 వ్యాసనిరాజ వీధి,
గాంధీనగరం,
విజయవాడ - 2.
టెలిఫోను: 524
టెలిగ్రాం: SAIMINES

రీజియనల్ ఆఫీసు:
టి. అశ్వత్థనారాయణ,
7. Francis Joseph St,
G. T. Madras - I.
ఫోను: 4694.


# ఉదజని బాంబుల నిర్మాణంలో బ్రిటన్ ముందంజ?

## తమ యుద్ధనివారణ శక్తి బాగా పెరిగిందని ప్రధాని ప్రకటన

లండన్, మే 21: ఇంకా జరుగుతూ రష్యా అమెరికాలు జరిపిన పరీక్షలలో ఉదజనిబాంబు లన్నిటినీ అధిగమించి, బ్రిటన్ ఉత్తమ సాధనం నిర్మించినట్లు, ఉదజనిబాంబు నిర్మాణం విషయంలో రష్యా అమెరికాలకంటె బ్రిటన్ ఎంతో ముందంజ వేసినట్లు అమెరికన్ పత్రికలు వ్రాస్తున్నాయి.

బ్రిటిషు పరీక్షను గురించి ఇవాళ పార్లమెంటులో ప్రధాని శ్రీ మాక్మిలన్ ఒక ప్రకటన చేస్తూ, ఈ పరీక్ష జయప్రదమయిందనీ, దీనితో బ్రిటన్ యుద్ధ నివారణశక్తి బాగా పెరిగిందనీ అన్నారు.

పరీక్షలోపం ఏర్పాట్లు జాగ్రత్తగా జరిగాయన్నారు. ప్రాణవస్తువు కాని అస్త్రవస్తువు కాని సంధించకుండా ఎంతో జాగ్రత్తపడ్డారు. క్షేలుడు సమయంలో వాతావరణం నిర్మలంగావుంది. సముద్రపు నీటిమట్టానికి ఎంతో ఎత్తున, నౌకామార్గాలకు చాలదూరంలో క్షేలుడు సంధించింది. అగ్నిగోళం ఆరుగుమటమే నీటిమట్టానికి చాలా ఎత్తులో వుంది. వాయువులవల్ల హాని ఎక్కడా ఎవరికీ సంభవించకుండా చూశారు.

కడెకెనో ధార్మిక శక్తితో పడిన ధూళి, క్షేలుడు సంధించినచోటనే కొద్ది గంటల్లో దూస్తే అది అల్పంగా కనపడింది అని శ్రీ మాక్మిలన్ చెప్పారు.

### భారత సింహళ ప్రధానుల విజ్ఞప్తి

అణ్వస్త్ర పరీక్షలను వెంటనే ఆపివెయ్యాలంటూ భారత సింహళ ప్రధాన మంత్రులు చేసిన విజ్ఞప్తికి జవాబు ఇవ్వడంకాని వ్యాఖ్యానం కాని చేస్తారా అని, ప్రతిపక్షపు నాయకుడు శ్రీ గైట్స్కెల్ అడిగారు. పరీక్షలు జరిపేముందు బ్రిటన్ ఈ ఆసియా రాజ్యాల ప్రధానమంత్రులతో సంప్రదించారా అనికూడా అడిగారు.

అభిప్రాయ భేదాలున్నప్పటికీ, బ్రిటన్ అభిప్రాయం ఏమిటో అందరికీ తెలుసును అని, శ్రీ మాక్మిలన్ జవాబుగా చెప్పారు. కొద్దివారాలలో యీ ప్రధానమంత్రులతో ఈ విషయాలను చర్చించే అవకాశం లభిస్తున్నదనికూడా చెప్పారు.

కార్మికపక్ష నాయకుడు శ్రీ ఎరిక్ ఫైచర్ అమెరికా పత్రికల వార్తలను గుర్తుకు తెచ్చి, ఇంకా భారత సింహళ ప్రధానమంత్రులు సూచించినట్లు అణ్వస్త్ర పరీక్షల తక్షణ నిషేధం కోసం సమావేశం జరిపించవలసిన తరుణం రాలేదా అని ప్రశ్నించారు.

ఇప్పుడు అవసరమైనచోటల్లా నిపుణుల సలహా తీసుకోడం అవసరం అని శ్రీ మాక్మిలన్ జవాబిచ్చారు. "మనలక్ష్యాలు సాధించడానికి కనీసం అవసరమైనది నేను చెయ్యగలనని వాగ్దానం ఇస్తున్నాను" అని శ్రీ మాక్మిలన్ అన్నారు.

### ప్రపంచ ఆరోగ్య సభలో భారత తీర్మానం

జెనీవా, మే 21: అణ్వస్త్ర పరీక్షల వల్ల మున్ముందు దుష్ఫలితాలు, దుష్పరిణామాలు ఎలావుంటాయో తెలియదు. ప్రాణికోటికి నికలాపత్తు ప్రాప్తించగల ప్రమాదం ఉన్నది అంటూ, తక్షణం ఈ పరీక్షలను ఆపుచెయ్యాలని ప్రపంచ రాజ్యాలన్నింటికీ విజ్ఞప్తిచేస్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థకు చెందిన ఒక సంఘంలో భారతదేశం, జపాన్‌లు ఒక తీర్మానాన్ని నిన్న ప్రతిపాదించాయి. తరువాతి దీనిని అస్ట్రేలియా, ఇండోనేషియా, నేపాల్, కాయిలాండ్ బలపరిచాయి.

కాని ఇవాళ జపాన్, కాయిలాండ్‌లు ఈ తీర్మానాన్ని బలపరచలేమంటూ తమ పేర్లు ఉపసంహరించుకున్నాయి. ఆరోగ్య సంస్థకు రాజకీయాలతో ప్రమేయం లేదు, అని ఇందుకు జపాన్ కారణం చెప్పుకుంది.


చూడండి! సన్‌లైట్ సగంబిళ్ల మాత్రమే ఈ బట్టలన్నిటిని ఉతికింది!

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను, కాంతివంతముగాను ఉతుకును

S 248-50 TI

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ

ఇందుమూలముగా అందరికు ముఖ్యముగా తిరుపతి జిల్లావారు విద్యుచ్ఛక్తి ఉపయోగకారులకు తెలియపరచేదేమనగా, సదరు విద్యుచ్ఛక్తిశాఖను 22-5-57 నుండి ప్రభుత్వ పుత్రత్వ Memo 1728-T/57-2 తేది 17-5-57 మేరకు ప్రభుత్వము స్వాధీనపరచుకోనదలదు.

పై తేదీనుండి, తిరుమల తిరుపతి దేవస్థానపు విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండింగ్ యింజనీరు, అపరేషను, అనంతపురం వారి స్వాధీనములో యుండును.

విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించిన అన్ని వివరములను డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, (అర్బన్), తిరుపతి ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

విద్యుచ్ఛక్తి బిల్లులు, మరియు సదరు విద్యుచ్ఛక్తి శాఖకు చెందవలసిన బకాయిలు, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారిచే నియమించబడిన క్యాషియరుకు గాని, బిల్లు కలెక్టరుకుగాని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఆఫీసు (తిరుపతి) వద్ద చెల్లించవలయును.

(సం) వి. పార్వతీశం,
సూపరింటెండింగు ఇంజనీరు,
అపరేషను, అనంతపురం.



AT LESS THAN HALF PRICE
ONLY FOR 15 DAYS MORE
ALL WATCHES MADE BY FAMOUS FACTORIES
EACH GTD. 10 YEARS

FREE—One Wrist Watch on purchase of 3 Wrist Watches at a time. one Pocket Watch on 2 Wrist Watches & one Fountain-pen on purchase of one Wrist Watch.




H. DAVID & CO.
POST BOX No. 11424, CALCUTTA



పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణా
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు 17



నేడే చూడండి

అబాలగోపాలము చూచి ఆనందించుచున్న

అంజలీ పిక్చర్సువారి

"సువర్ణసుందరి"

డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య

Floodlight


Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.

# నైవేలిలో మొదటి గనికి ప్రారంభోత్సవం

నైవేలి, మే 20: భారత ప్రధాని నెహ్రూ యీవారం నైవేలిలో మొదటి లిగ్నైట్ గని త్రవ్వకం ప్రారంభోత్సవాన్ని జరిపారు. గనుల త్రవ్వకం వ్యవహారాల ప్రథమ దశ దీనితో యిపుడు ప్రారంభమైంది.

ప్రధాని నెహ్రూ యీ సందర్భమున మాట్లాడుతూ యీ ప్రాజెక్టు ఒక రాష్ట్రపథకం మాత్రమే కాకుండా భవిష్యత్తులో దేశంసాధించగల పారిశ్రామికాభివృద్ధికి చిహ్నమని కూడా అన్నారు.

సుందరమైన లంక నుంచి వచ్చిన భారత ప్రధాని లిగ్నైట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయమున చాలా కులాసాగా ఉన్నారు. ఆయన ప్రసంగం ముగిసినమీదట బ్రహ్మాండమైన ట్రాక్టరుత్రవ్వకంపని మొదలు పెట్టినపుడు జనసమూహం అడ్డం ఉన్నంగున వేదిక అంచులో కట్టిఉన్న యినుపకమ్మి మీద ఒకవైపు ముఖ్యమంత్రి కామరాజ్ వేయిని మరోవైపు శ్రీ టి. యస్. మణిని ఆధారంగా చేసుకొని గారడీవానిలాగా శ్రీ నెహ్రూ నిల్చొని ఆ బ్రహ్మాండమైన త్రవ్వకం యంత్రాలు పనిచేయడం చూచారు.




క్రమంతప్పకుండా నీమ్ టూత్ పేస్ట్ చిన్నతనంనుంచి వాడితే, పళ్లు, చిగుళ్లు గట్టిపడి జీవితాంతం బాగా వుంటాయి. వేపలోవున్న గుణాలు, దానివల్ల అందించగల ప్రయోజనాలు అన్నీ మాత్రమే గాక, అదునిక దంత వైద్యంలో ప్రశస్తిగాంచిన క్లోరోఫిల్‌లోని గుణాలు కూడా మీలో కలవు. దంత క్షయం నిరోధించి, నోటలోని దుర్గంధాన్ని తొలగించి, ఉత్సాహ, నిశ్వాసలలో ఉల్లాసాన్ని లేకుండా చేస్తుంది.

ఏక్ టూత్ పేస్ట్ అన్నివిధాల శ్రేష్ఠమైనది; అన్ని గుణగణాలు గల మరొక టూత్ పేస్ట్ లేదు.

ప్రాజెక్టులు నవభారత నిర్మాణానికి ప్రాతిపదిక

ప్రధాని నెహ్రూ యీ సందర్భమున యిలా ప్రసంగించారు.

"ఇటువంటిగొప్ప ప్రాజెక్టులు దేశం భావి భాగ్యోదయానికి సహాయకారిగా ఉండగలవు. జాతియ విశేష విస్తరణ కేంద్రాల ద్వారా ప్రజాభ్యుదయం కొంతవరకు సాధించడం సాధ్యమైనను దేశాభ్యుదయాన్ని శీఘ్రంగా సాధించటానికి యీలాంటి ప్రాజెక్టులు మహత్తరమైన శక్తికలిగి ఉన్నాయి.

వీటికి విశేషధనవ్యయం కావడం నిజమే. భావితరాలవారు శ్రేయోభివృద్ధికలిగి సౌఖ్యంగా ఉండటానికి ప్రస్తుతం మనం త్యాగబుద్ధితో కొంత భారాన్ని భరించడం అవసరం.

పన్నులభారం

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా నిర్వహించటానికి ప్రజలపై ఎక్కువ పన్నులను వేయక తప్పదు. నవభారతి నిర్మాణం తొందరగా సాధించాలంటే యిటువంటిమహత్తరమైన ప్రాజెక్టులు ధనవ్యయం ఆలోచనలతో నిమిత్తం లేకుండా నిర్వహించాలి. ప్రజలు ఈ భారాన్ని భరించటానికి సిద్ధపడాలి.

మూడేళ్లక్రితం నేను యిక్కడికివచ్చి నపుడు పరిశోధన నిమిత్తం జరిగినగని త్రవ్వకం చూచాను. తరువాత పలు దర్శనాలు అనంతరం యీ పని తొందరగా నిర్వహించాలని నిశ్చయించి ప్రాజెక్టు నిర్వహణాబాధ్యతను భారత ప్రభుత్వం తీసుకున్నది. ఈ ప్రాజెక్టును భారత ప్రభుత్వం నిర్వహించినా మరెవరు నిర్వహించినా దాని ప్రయోజనం ముఖ్యంగా మద్రాసు రాష్ట్రానికి బాగా లాభిస్తుంది. ఇటువంటి ప్రాజెక్టు వల్ల వ్యయంకన్నా ప్రయోజనం చేకూరడమే కాకుండా భావిభాగ్యోదయానికి చిహ్నంగా ఉన్నందుకు మరింత ఆనందిస్తున్నాను.

మందగతి తగదు

విశేష ధనవ్యయంతో కూడిన అనేక ప్రాజెక్టులు ప్రారంభించటంలో తొందరపాటు తగదని అనేవారు బహుశా ఉండవచ్చును. అభ్యుదయకార్యాల నిర్వహణలో తొందర పడుతున్నామనడం నిజమే. అయితే ముందుగా ఆలోచించి పథకాలు సమర్థవంతంగా నియమం చేయకుండా అవి చేరంతో యీ పనులను ప్రభుత్వం నిర్వహింపవలసిన అవసరం లేదు. తొందర పడుతున్నామని అనడంలో అర్థంలేదు.

ఏటి ప్రవాహం మధ్య దిగినమీదట తొందరగా దరి చేరటానికి ప్రయత్నించాలిగాని మందగతిని పోదామని అనుకుంటేమాత్రం ప్రవాహం మనలను తప్పక కొట్టుకుపోతుంది. భావితరాల వారు సౌఖ్యంగా ఉండటానికి మనం యీ భారాన్ని మోయాలి.

పనివారు భాగస్వాములు

పనివారు యిక్కడి యేపనులను సంపాదించుకోవాలనే ఆకాంక్షను మాత్రమే కలిగి రాకూడదు. అట్టి ఉద్దేశ్యము ముఖ్యమే అయినప్పటికి యీ మహత్తరమైన కార్యనిర్వహణలో తాము సహ భాగస్వాముల సేవాభావం పనివారిలోను ఇంజనీర్లలోను యితర ఉద్యోగులలోను ఉండాలి. అట్టి ఉత్సాహం ఆకాంక్షలతో యీలాంటి గొప్ప ప్రాజెక్టులను నిర్వహించి నవభారత నిర్మాణానికి ప్రతివారు తోడ్పడాలి. పని వారిలో యిటి భావం కలిగించటానికి వైవిధ్య కార్యోపకమను అవ్యాతుకు ఇంజనీర్లు అవసరమైతే కరపత్రాల ద్వారా కూడా ప్రచారం చేయాలి."

ప్రధాని నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధి, గవర్నరు ఎ. కె. జాన్, ముఖ్యమంత్రి కామరాజ్, భారతి ప్రభుత్వమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌లతో కలిసి ఉలుందూరు పేట బిమా వ్రాశియంలో దిగి కారులో నైవేలి వచ్చారు. మార్గం పొడుగునా అసంఖ్యాక జనసమూహం భారతి ప్రధానికి ఉత్సాహంతో స్వాగతమిచ్చారు.

శ్రీ నెహ్రూ నైవేలీలో మొదట ప్రచారకేంద్రంలో ప్రాజెక్టు నమూనాలను దర్శించారు.

ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి నిర్మితమైన ప్రత్యేక పందిరికి శ్రీ నెహ్రూ రాగానే లిగ్నైటు ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. యం. యస్. మణి ఆయనకు పుష్పమాలవేసి యీ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను పొగడ్తలతో వివరిస్తూ మొదటి గని త్రవ్వకంపనిని ప్రారంభించి ఆశీర్వదించాలని కోరారు.

పథకం వచ్చినవారిలో మంత్రులు పి. సుబ్రహ్మణ్యం, యం. భక్తవత్సలం ఆర్. వెంకట్రామన్, పి. కక్కన్, శ్రీయుతులు ఎ. పి. రామస్వామి రెడ్డియార్, ఎ. వి. అలగేశన్, పాండిచేరి చీఫ్ కమిషనరు యం. కె. కృపాలానీ, డా॥ వి. రామస్వామి మొదలియార్, దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు టి. ఎ. జోసఫ్, గ్రూప్ కెప్టెన్ పర్యావరాయణ మున్నగు పలువురు ప్రముఖులు వున్నారు.

# రాష్ట్రపతిదాకా వెళ్లినమరణశిక్షలను రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించరాదు

## దేశీయాంగమంత్రి విస్పష్ట ప్రకటన

### కేరళ ప్రభుత్వం కేంద్రంతో సంప్రదించకుండానే రాజకీయ ఖైదీల విడుదల ఉత్తర్వులను జారీచేసింది

న్యూఢిల్లీ, మే 21: ఒకనికి మరణశిక్ష విధించినప్పుడు, ఆ తగ్గి క్షమించవలసిందిగా కోరుతూ పెట్టుకున్న దరఖాస్తును రాష్ట్రప్రభుత్వం తిరస్కరించిన అనంతరం, రాష్ట్రపతికి అటువంటిదే, ఇంకో దరఖాస్తును పంపుకొనివున్న సందర్భాలలో, ఆ శిక్షపడిన మనిషిని క్షమించే హక్కు, ఆ శిక్షను తగ్గించే హక్కు, రాష్ట్రప్రభుత్వానికి లేదని దేశీయాంగమంత్రి పండిత పంత్ నేడు లోక్‌సభలో విస్పష్టంగా ప్రకటించారు

ఏమిచేసినా రాష్ట్రపతే చేయాలి

రాష్ట్రపతి దగ్గిరకు దరఖాస్తువచ్చిన తర్వాత, ఆ విషయాన్నంతా, ఇక రాష్ట్రపతి చూడవలసిందే. ఆ వ్యవహారం, అప్పుడు, ఆయన అధికారంలోకి వస్తోంది. ఆయన ఒక్కడూ తప్ప మరి ఎవరికి ఆ విషయాన్ని గూర్చి, ఏమి చెయ్యడానికి, అధికారం లేదు. ఆ అధికారం రాష్ట్రపతి ఒక్కడియందే నిక్షిప్తం అయివుంది అన్నారు.

కేరళప్రభుత్వం చర్య

కేరళలో రాష్ట్రప్రభుత్వం మరణశిక్షను తగ్గిస్తూ, రాజకీయఖైదీలను వదులుతూ జారీచేసివున్న ఉత్తర్వులను గురించి నేడు లోక్‌సభలో శ్రీ చౌహాన్, మధుర్, శ్రీ ఏ. ఎం. థామస్, శ్రీ బిభూతి మిశ్రాలు, కలిసి దర్యాప్తాన్ని ఒకదాన్ని లేవదీశారు. ఈ ఉత్తర్వులను జారీ చేసి, ఆ ఖైదీలను విడుదల చెయ్యడానికి, ఆ మరణశిక్షను తగ్గించడానికి ముందు, కేరళ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అనుజ్ఞను పొందిందా? అని వారు అడిగారు.

ఈశ్వర అయ్యరు అభ్యంతరం

ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి, దేశీయాంగ వ్యవహారాలమంత్రి శ్రీ దాతార్ లేనందున వుండగా, శ్రీ ఈశ్వర అయ్యరు (స్వ) లేచి ఈ విషయాన్ని ఈ సభలో చర్చించేందుకు వీలు లేదని, రాజ్యాంగంలో 161 అధికరణం ప్రకారం రాష్ట్రప్రభుత్వానికి, అటువంటిపనులు చేయగల అధికారం వున్నదని, అభ్యంతరవాదం చేశారు. "ఆ అధికారం సంపూర్ణమైంది. కేంద్ర ప్రభుత్వానికి దానితో సంబంధం లేదు. కాబట్టి ఇక్కడ ఈ విషయాన్ని చర్చించకూడదు" అన్నారు.

సభాపతితీర్పు

పండితి పంత్ భారం పరిహరించారు.

అప్పుడు సభాపతి శ్రీ అయ్యంగారు ఈలా అన్నారు. ఈ ప్రశ్న కొంతవ్యాయశాస్త్ర విషయాలకు సంబంధించిందిగా వుంది. అందుచేత ముఖ్యమైందిగా కన్పించింది. అందుచేత అనుమతించాను.

శ్రీ అయ్యంగారు, శ్రీ ఈశ్వర అయ్యరు అభ్యంతరాన్ని, త్రోసివేశారు.

అసలు ప్రశ్న

శ్రీ వి. పి. నాయర్: ఈ వ్యవహారం కేంద్రానికి సంబంధించింది కాదు గాబట్టి ఇక్కడ దీన్ని చర్చించేందుకు వీలు లేదు.

స్పీకరు: ఇప్పుడు ప్రశ్న రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించిందా, లేదా, అని, గాని ఇంకోటి కాదు. అందువల్ల, ఈ అభ్యంతరానికి అవకాశం లేదు.

పండితపంత్: ప్రతిపక్షం పక్షులు, మమ్మల్ని, వారి ప్రశ్నలకు జవాబులు చెప్పడంలో కొంతెం జాగ్రత్తగా వుండటం మంచిది, అన్న భావాన్ని పడుతున్నట్లయితే, వారి భావాలను మేము మన్నిస్తాము.

కమ్యూనిస్టులు ఎంతమంది

శ్రీ బిభూతి మిశ్రా: ఖైదీలలో ఎంతమంది కార్యకర్తలు వున్నారు?

పండిత పంత్: కొంతమంది వున్నారు.

డా॥ కె. బి. మీనన్: ఆ శిక్షితులలో కమ్యూనిస్టులు ఎంతమంది? మరణశిక్షనుంచి రక్షించవలసిందని అంగుదరఖాస్తు పెట్టుకున్నారా? అటువంటి దరఖాస్తును రాష్ట్రపతి తిరస్కరించిన సందర్భం ఇందులో వుందా?

పండితపంత్: కమ్యూనిస్టులు ఎంతమంది వున్నారో, నేను ఖచ్చితంగా చెప్పేందుకు లేదు. కాని అందులో కమ్యూనిస్టులు వున్నారని మాత్రం చెప్పగలను. అందులో ఒకనికి మరణశిక్ష విధించగా, అతను, గవర్నరుకు, రాష్ట్రపతికి, దరఖాస్తులు పెట్టుకున్నాడు. ఆ ఇద్దరు, ఆదరఖాస్తును తిరస్కరించారు.

కేంద్రంతో సంప్రదించలేదు

శ్రీ దాతార్, అసలు ప్రశ్నకు, సమాధానం ఇచ్చారు. "కేరళ ప్రభుత్వం ఆ ఉత్తర్వులు జారీచేసే ముందు కేంద్రప్రభుత్వంతో సంప్రదించలేదు. అయితే మరణశిక్షలను తగ్గించడాన్ని గురించి కేరళ ప్రభుత్వం కొన్ని వివరాలను పంపించింది. వాటిని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం విచారిస్తున్నది" అన్నారు.

# పోలీసు ఉద్యోగుల తాత్కాలిక తొలగింపు

## విక్టోరియారాణి ప్రతిమను రక్షించని కారణం

వారణాసి, మే 21: కాశీభాగ్ వద్దవున్న విక్టోరియారాణి కలశరాణి ప్రతిమను కాపాడలేకపోయినందుకు ఐగురుగు పోలీసుఉద్యోగులను డిప్యూటీ పోలీసుఇన్స్పెక్టరు జనరల్ తాత్కాలికంగా తొలగించారు.

శ్రీ రాజబాబాయణసింగ్ నాయకత్వాన పోలీసు ప్రదర్శకులు యీ ప్రతిమను యీ నెల 10వ ధ్వంసం చేసివేసినది తెలిసినదే. 46మందిఅరెస్టు కూడా అయినారు. (స్వ వి)

# ఉద్యోగాలూ-ఉద్యోగులూ

హైదరాబాదు, మే 19: వరంగల్లుజిల్లా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి మహిళాశాఖ డాక్టరు కుమారి రంగాబాయి డాక్టరు శ్రీమతి సత్యభామా సుందరం బదులు నిజామాబాదు జిల్లా బన్సవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళాశాఖ డాక్టరుగా పనిచేస్తారు.

గుంటూరుజిల్లా చీరాల ఆసుపత్రిలో వేరవలసివచ్చిన డాక్టరు రాజేశ్వరిని కోరుతూ ప్రభుత్వం లోగడ ఇచ్చిన ఉత్తరువులు రద్దయినవి.

నెల్లూరు జిల్లాలో మూడవ తరగతి మేజస్ట్రేటుగా శ్రీ ఎ. కళ్యాణరావు నియమితులయినారు.

చిత్తూరు జిల్లాలో మూడవ తరగతి మేజస్ట్రేటుగా శ్రీ కె. వి. పటరాజన్ నియమితులయినారు.

పశ్చిమ గోదావరిజిల్లా అదనపు జిల్లా మేజస్ట్రేటుగా శ్రీ కె. అబ్దుల్ రహమాన్ నియమితులయినారు.


కావలెను

బిజామాబాదుజిల్లా బన్సువాడ (Banswada) గ్రామములో ఆంధ్ర దిన, పక్షపత్రికల, భారతి మాస పత్రికలకు వారి స్వంతబాధ్యతమీద పత్రికలు యించుటకు ధరావతు చెల్లించగల న్యూస్ ఏజంటు కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అపురూపమైతో ప్రతిదినము స్నానముచేసిన తరువాత అతడు ఆనందముగా పాఠశాలకు "వెళ్లునప్పుడు మీ బిడ్డ ఈ విధముగా తలచును. హమామ్ శుద్ధమైన సబ్బు — సుకుమారమైన చర్మముతో దాలామందిది. పిల్లలు దాని మనోహరమైన పరిమళమును రంగును ఇష్టపడుదురు.

టాటావారి
హమామ్
టాయిలెట్ సబ్బు



| | | |
|---|---|---|
| 1. జైహింద్ టాకీస్ | ... | విజయవాడ |
| 2. పూర్ణా థియేటర్ | ... | విజయనగరం |
| 3. పూర్ణా థియేటర్ | ... | విశాఖపట్టణం |
| 4. సినీమా మెజస్టిక్ | ... | కాకినాడ |
| 5. శ్యామలా టాకీస్ | ... | రాజమండ్రి |
| 6. వెంకటేశ్వర టాకీస్ | ... | ఏలూరు |
| 7. రంగా మహల్ | ... | భీమవరం |
| 8. మినర్వా టాకీస్ | ... | మచిలీపట్టణం |
| 9. గైటీ థియేటర్ | ... | తెనాలి |
| 10. ఆనంద్ మహల్ | ... | గుంటూరు |
| 11. న్యూటాకీ పిక్చర్ ప్యాలెస్ | ... | నెల్లూరు |
| 12. కమలేశ్వర టాకీస్ | ... | అమలాపురం |
| 13. రామకృష్ణా థియేటరు | ... | శ్రీకాకుళం |
| 14. రామా టాకీస్ | ... | బొబ్బిలి |
| 15. విక్టరీ టాకీస్ | ... | కర్నూలు |
| 16. రఘుపీర్ టాకీస్ | ... | అనంతపూర్ |
| 17. దిల్షాద్ టాకీస్ | ... | హైదరాబాద్ |
| 18 మినర్వా టాకీస్ | ... | సికింద్రాబాద్ |
| 19. చౌదరీ టాకీస్ | ... | వరంగల్ |

పూర్ణా రిలీజ్
BALU BROS



ప్రతివారికీ తెలుసు—




అందువల్లనే అధిక సంఖ్యాకులు ఇతర టీలకంటె

బ్రూక్ బాండ్ టీనే

సేవించుచున్నారు!